KR TV

# మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 | సంచిక 261 | శనివారం 23 ఆగస్టు 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-

## ఆపరేషన్ సింధూర్ వల్లే యూరియా ఆలస్యమైంది


2 లో

ఆపరేషన్ సిందూర్ వల్ల యూరియా రావడం ఆలస్యమైందని బీజేపీ సీనియర్ నేత, మెదక్ ఎంపీ ఎం. రఘునందన్ రావు వెల్లడించారు. శుక్రవారం సిద్దిపేటలోని విఏఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ.. కొంత మంది కావాలని యూరియా కొరత పేరిట చెప్పులను లైన్‌లో పెట్టించి మరి రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను వారం రోజుల్లో తెలంగాణకు తీసుకు వస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతులకు యూరియా ఇచ్చేది బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కాదని కేంద్ర ప్రభుత్వం మాత్రమే అని ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు గుర్తు చేశారు.

## కేటీఆర్ క్యారెక్టర్ లేనివాడు..

### ఆయనకు రాజకీయంగా మెచ్యురిటీ రాలేదు – జగ్గారెడ్డి



2 లో

బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌తోపాటు ఆ పార్టీ ఎమ్మెల్యే కేటీఆర్‌పై కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గారెడ్డి మరోసారి మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. పదేళు మంత్రిగా పని చేసిన కేటీఆర్‌కి రాజకీయంగా మెచ్యూరిటీ రాలేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ దీక్ష.. కాంగ్రెస్ పార్టీ చేసిన డిజైన్ అని అభివర్ణించారు. కేసీఆర్ జాక్‌పాట్ కొట్టాడు. కానీ మా వాళ్ళు కొట్ట లేక పోయారన్నారు. అన్నం లేకుండా కేసీఆర్ ఉండగలడా? అంటూ ఈ సందర్భంగా ఆయన సందేహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతంగా మాట్లాడాల్సిన కేటీఆర్ నోరు జారుతున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బీజేపీ అంటే అంత భయమెందుకు..


### ప్రభుత్వంపై బండి సంజయ్ ఆగ్రహం


2 లో

కాంగ్రెస్ సర్కార్‌కు బీజేపీ అంటే అంత భయమెందుకని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. శుక్రవారం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు చేవెళ్ల వెళ్తున్న రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావును అరెస్ట్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా అరుణాచల్ ప్రదేశ్ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం బాటలోనే కాంగ్రెస్ నడుస్తోందని ఆరోపించారు. జీహెచ్ఎంసీ పరిధిలో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తే.. బీజేపీ కార్యకర్తలను అక్రమంగా అరెస్టులు చేసి తమ వైఫల్యాలను కాంగ్రెస్ కప్పిపుచ్చుకోవాలనుకుంటోందని కామెంట్ చేశారు.

## ఆధార్ కార్డు ప్రభుత్వం జారీ చేసిందే కదా.

### ఎన్నికల సంఘం అంగీకరించాల్సిందే: సుప్రీం కోర్టు


2 లో

బీహార్ ఓటర్ లిస్టులో పేర్ల తొలగింపుపై విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. ఓటర్ లిస్టు సవరణకు ఆధార్ కార్డు సరిపోతుందని స్పష్టం చేసింది. ఆధార్ కార్డును ప్రూఫ్ ఆఫ్ రెసిడెన్స్ గా ఓటర్లు సబ్మిట్ చేయవచ్చునని చెప్పింది.

## పదేళ్లు ఉద్యోగాలు ఇవ్వలేదు.. పైగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు!


2 లో

బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉండి ఉద్యోగాలు ఇవ్వలేదని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుంటే తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు చూసి బీఆర్ఎస్ నేతలు ఓర్వలేకపోతున్నారన్నారు. బీఆర్ఎస్ వాళ్లను చూసి నవ్వాలో, ఏడవాలో అర్థం కావడం లేదని విమర్శించారు. మెకానికల్ లైఫ్ కాదు.. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య మానవ సంబంధాలే ఉండాలని తాము చూస్తున్నామన్నారు.


2 లో

## కేసీఆర్, హరీష్‌రావుకు హైకోర్టులో బిగ్ షాక్!

- కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై స్టే లేదు
- ప్రభుత్వంపై కూడా హైకోర్టు సీరియస్
- "అసెంబ్లీ చర్చ కొనసాగుతున్న వేళ స్టే ఎలా?" –హైకోర్టు తీర్పు
- పబ్లిక్ డొమైన్‌లో ఉంటే కమిషన్ రిపోర్టును వెంటనే తొలగించండి – హైకోర్టు ఆదేశం
- అవినీతి ఆరోపణల మధ్య హైకోర్టు సూచనలు – తదుపరి విచారణ 4 వారాలకు వాయిదా

తెలంగాణ హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావులకు ఎదురుదెబ్బ తగిలింది. కాళేశ్వరం రిపోర్టుపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టును కొట్టివేయాలంటూ కేసీఆర్, హరీశ్ రావు వేసిన పిటిషన్లను విచారించిన హైకోర్టు.. పిటిషనర్లు కోరిన విధంగా ఈ సమయంలో స్టే ఇవ్వాల్సిన అవసరం లేదని చెప్పింది. అసెంబ్లీలో చర్చ ఉంది కాబట్టి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని చెప్పింది. ఈ సందర్భంగా పీసీ ఘోష్ కమిషన్ నివేదికను పబ్లిక్ డొమైన్ లో ఉంటే వెంటనే తొలగించాలని ప్రభుత్వానికి సూచించింది హైకోర్టు. పూర్తి వివరాలతో మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది.

విచారణ సందర్భంగా హైకోర్టులో కమిషన్ తరపున వాదనలు అడ్వొకేట్ జనరల్ నిరంజన్ రెడ్డి కాళేశ్వరం కమిషన్ నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెడుతామని కోర్టుకు తెలిపారు.

## ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు

### రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం



2 లో

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపారు. రాష్ట్రపతి ఆమోద ముద్రతో ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు చట్టరూపం దాల్చింది. పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదించిన తర్వాత ఈ బిల్లును రాష్ట్రపతికి పంపారు. పార్లమెంట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఈ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. ఇకపై ఆన్‌లైన్ గేమింగ్‌పై ఈ నూతన చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నారు.

## మేమెలా మద్దతిస్తాం..

### ఉప రాష్ట్రపతి ఎన్నికపై చంద్రబాబు




2 లో

ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రకటించిన తెలుగు అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి కాకుండా ఎన్డీయే ప్రకటించిన అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతు ఇవ్వడంపై ఏపీ సీఎం చంద్రబాబు వివరణ ఇచ్చారు. టీడీపీ ఎన్నికల ముందు నుంచి ఎన్డీయే భాగస్వామ్య పక్షంగా ఉందని ఆయన తెలిపారు. కాబట్టి ఎన్డీయే అభ్యర్థికే తమ మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## నేటి మాట


మోసం చేయడం కంటే ఓటమిని పొందడమే గౌరవప్రదమైన విషయం



– అబ్రహాం లింకన్

## సహస్రను చంపింది పదో తరగతి విద్యార్థి

- దొంగతనం కోసం వెళ్లి హత్యా
- పేపర్పై స్క్రిప్ట్ రాసుకొని చోరీ
- అడ్డొస్తే ఏం చేయాలో ప్లాన్
- నిందితుడు పక్క బిల్డింగ్ వాసి
- కూకట్పల్లి పదేండ్ల బాలిక హత్య కేసు ఛేదించిన పోలీసులు



రాష్ట్రంలో సంచలన సృష్టించిన కూకట్‌పల్లి బాలిక సహస్ర హత్య కేసును ఛేదించారు పోలీసులు. 10వ తరగతి చదివే అబ్బాయి సహస్రను హత్య చేసినట్లుగా తేల్చారు పోలీసులు. సహస్ర ఇంటి పక్క బిల్డింగ్‌లోనే నిందితుడు ఉంటున్నట్లు గుర్తించారు పోలీసులు. దొంగతనానికి వెళ్లి అడ్డు వచ్చిన సహస్రను దారుణంగా చంపేశాడు నిందితుడు.పోలీసుల వివరాల ప్రకారం.. బాలుడు సహస్ర ఇంట్లో దొంగతనానికి వెళ్లాడు. ఇంట్లోకి చొరబడి 80 వేలు తీసుకుని పారిపోతుండగా సహస్ర బాలుడ్ని చూసి అడ్డుకుంది.

## ప్రజలకు అర్థమైంది.. వారి పతనం ప్రారంభమైంది!


2 లో

మాజీ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదని, ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఫైర్ అయ్యారు. కేసీఆర్ ముందుచూపు, పాలన అంటే ఏంటో జనాలకు ఇప్పుడు అర్థమైందని.. రైతును అరిగోస పెడుతున్న వారి పతనం ప్రారంభమైందన్నారు. నాడు కేసీఆర్ యూరియా కోసం ముందస్తు ప్రణాళికలు రూపొందించారన్నారు. వ్యవసాయ అధికారుల నుంచి రైల్వే శాఖ వరకు కేసీఆర్ స్వయంగా సమన్వయం చేశారని కేటీఆర్ చెప్పుకొచ్చారు.'రైతును అరిగోస పెడుతున్న వారి పతనం ప్రారంభమైంది. కేసీఆర్ ముందుచూపు, పాలన అంటే ఏంటో ప్రజలకు ఇప్పుడు అర్థమైంది.

# సహస్రను చంపింది పదో తరగతి విద్యార్థి

మొదటి పేజీ తరువాయి

సహస్ర ప్రతిఘటించడంతో బాలిక గొంతు నులిమి హత్య చేశాడు నిందితుడు. సహస్ర చనిపోయిందో లేదో అనే అనుమానంతో గొంతు కోసిన నిందితుడు.. ఎట్టి పరిస్థితుల్లో బతకకూడదని బాలిక శరీరంపై విచక్షణరహితంగా కత్తితో పొడిచాడు.

దొంగతనం ఎలా చేయాలో నిందితుడు ముందే ప్రిపేర్ అయ్యాడు. హౌ టు ఎంటర్ హోమ్, హౌ టు బ్రేక్ గాడ్ హుండీ, హౌటూ ఎస్కేప్ అంటూ పేపర్?లో స్క్రిప్ట్ రాసుకున్నాడు బాలుడు. ప్లాన్?లో భాగంగా వచ్చేటప్పుడే నిందితుడు కత్తి వెంట తెచ్చుకున్నాడు. అంతా ప్లాన్ ప్రకారమే జరగగా.. డబ్బులు తీసుకుని పారిపోతున్న సమయంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న సహస్ర చూసి అడ్డుకోవడంతో.. తన దొంగతనం గురించి ఎక్కడ బయటపడుతుందోనని సహస్రను కిరాతకంగా హత్య చేశాడు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

హైదరాబాద్ కూకట్?పల్లిలో పదకొండేండ్ల బాలిక సహస్ర దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. బాలిక తల్లిదండ్రులు ఇద్దరూ పనికి వెళ్లిన సమయంలో సహస్ర ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో దారుణ హత్యకు గురయ్యింది. పట్టపగలు బాలిక ఇంట్లోనే జరిగిన ఈ హత్యోదంతం స్థానికంగా తీవ్ర సంచలనం కలిగించింది. బాలిక మెడ, ఛాతీ, పొట్ట భాగంలో కత్తితో విచక్షణరహితంగా పొడిచాడు దుండగుడు.

సహస్ర మర్డర్ సంచలనం సృష్టించడంతో పోలీసులు ఈ కేసును సీరియస్?గా తీసుకుని దర్యాప్తు చేపట్టారు. చివరకు సహస్రను హత్య చేసింది ఇంటి పక్కనే ఉన్న 10వ తరగతి అబ్బాయిగా పోలీసులు గుర్తించారు. బాలికను హత్య చేసింది 10వ తరగతి చదివే విద్యార్థి అని తెలియడంతో స్థానికులు నిర్ఘాంతపోయారు. 10వ తరగతిలోనే ఇంతా క్రిమినల్ బ్రెయిన్ ఏంటి అనుకోని షాక్ అవుతున్నారు.

# మేమెలా మద్దతిస్తాం..

మొదటి పేజీ తరువాయి

ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు అక్కడ మీడియాతో మాట్లాడుతూ.. దేశం గౌరవించదగ్గ వ్యక్తి సీపీ రాధాకృష్ణన్ అని తెలిపారు. ఆయన దేశానికి, ఉప రాష్ట్రపతి పదవికి వన్నె తెస్తారని ఆకాంక్షించారు. తెలుగువాడు అన్నప్పుడు గెలిచే అవకాశాలు ఉంటేనే అభ్యర్థిని పెట్టాలని ఇండియా కూటమికి చంద్రబాబు సూచించారు. గెలిచే అవకాశం లేకపోయినా అభ్యర్థిని పెట్టి ఇండియా కూటమి రాజకీయం చేస్తుందని మండిపడ్డారు. అది కాకుండా ఎన్డీయే కూటమిలో ఉన్నప్పుడు ప్రతిపక్ష (ఇండియా కూటమి) అభ్యర్థికి ఎలా మద్దతిస్తామని ప్రశ్నించారు. ఇదిలా ఉంటే.. ఏపీలో అధికార టీడీపీ-జనసేనతో పాటు ప్రతిపక్ష వైసీపీ కూడా ఎన్డీయే అభ్యర్థికే మద్దతు ప్రకటించాయి.

తెలుగు వ్యక్తి కాకుండా ఎన్డీయే అభ్యర్థికి అధికార, ప్రతిపక్ష పార్టీలు మద్దతు తెలపడంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. బీజేపీ అంటే బాబు, జగన్ , పవన్ కల్యాణ్.. ఈ ముగ్గురు మోదీ తొత్తులే అని విమర్శించారు. బీజేపీకి ఊడిగం చేసే బానిసలే అని మండిపడ్డారు. టీడీపీ, జనసేన పార్టీలది తెరమీద పొత్తు అని.. వైసీపీది తెర వెనుక అక్రమ పొత్తు అని విమర్శించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయే కూటమి నిలబెట్టిన బీజేపీ అభ్యర్థికి మద్దతు ఇవ్వడానికి వైసీపీకి సిగ్గుండాలని షర్మిల మండిపడ్డారు. అవినీతి కేసులకు భయపడి బీజేపీకి మళ్లీ దాసోహం అన్నారని విమర్శించారు. ఐదేళ్లు దోచుకుతిన్నది దాచుకోవడానికి బీజేపీకి జై కొట్టారని అన్నారు. ఈ దేశ ప్రతిపక్షాలన్నీ కలిసి రాజకీయాలతో సంబంధం లేని ఒక తెలుగు బిడ్డ, న్యాయ నిపుణుడిని నిలబెడితే, బీజేపీ నిలబెట్టిన ఆర్ఎస్ఎస్ వాదికి మద్దతు ఇస్తారా ? ఇది తెలుగు ప్రజలకు చేసిన ద్రోహం కాకపోతే మరేంటని ప్రశ్నించారు.

# 25న తెలంగాణ కేబినెట్ భేటీ



ఈనెల 25న మరోసారి తెలంగాణ కేబినెట్ సమావేశం జరగనుంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈనెల 25న సచివాలయంలో కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ భేటీలో ముఖ్యంగా అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ నివేదిక ప్రవేశపెట్టే తేదీలను ఖరారు చేయనున్నట్టు సమాచారం. కాళేశ్వరం నివేదికపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారని ఇటీవల హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించగా.. అసెంబ్లీలో నివేదిక ప్రవేశపెట్టిన అనంతరం చర్యలు తీసుకుంటామని న్యాయస్థానానికి ప్రభుత్వం సమాధానం ఇచ్చింది.

ఈ నేపథ్యంలో కాళేశ్వరం నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టేందుకు ఈ భేటీలో తేదీలను ఖరారు చేయనున్నట్టు తెలుస్తోంది. అయితే మరికొద్ది రోజుల్లో వినాయక ఉత్సవాలు మొదలవబోతుండగా.. ఉత్సవాల అనంతరమే అసెంబ్లీ సమావేశం ఉంటుందని కూడా వినిపిస్తోంది. అలాగే స్థానిక ఎన్నికలపై చర్చించనున్నట్టు సమాచారం. రేపు జరిగే PAC సమావేశంలో తీసుకునే నిర్ణయాన్ని బట్టి స్థానిక ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకోనుందని సమాచారం.

# ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం




కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపారు. రాష్ట్రపతి ఆమోద ముద్రతో ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు చట్టరూపం దాల్చింది. పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదించిన తర్వాత ఈ బిల్లును రాష్ట్రపతికి పంపారు. పార్లమెంట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఈ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. ఇకపై ఆన్‌లైన్ గేమింగ్‌పై ఈ నూతన చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నారు.

ఆన్‌లైన్ గేమింగ్ రంగాన్ని నియంత్రించే 'ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు 2025' ఆగస్ట్ 20న లోక్‌సభలో ఆమోదం పొందింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రవేశపెట్టిన ఈ బిల్లు, ప్రతిపక్షాల నిరసనల మధ్య పాస్ అయింది. ఆగస్ట్ 21న ఈ బిల్లును రాజ్య సభలో ప్రవేశపెట్టగా.. లోక్ సభలో మాదిరిగానే ఇక్కడ కూడా విపక్షాల ఆందోళనల మధ్యే బిల్లు పాస్ అయ్యింది.

రియల్ మనీ గేమింగ్ (పోకర్, ఫాంటసీ స్పోర్ట్స్) నిషేధించడం, ఈస్పోర్ట్స్, ఎడ్యుకేషనల్ గేమ్స్, సోషల్ గేమ్స్‌ను ప్రోత్సహించడం దీని లక్ష్యం. అలాగే భారత్‌ను గ్లోబల్ గేమింగ్ హబ్‌గా మార్చాలని కూడా టార్గెట్ పెట్టుకున్నారు. ఈ బిల్లు ప్రకారం సెంట్రల్ ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ ఏర్పాటు చేస్తారు. ఇది గేమ్స్‌ను ఈస్పోర్ట్స్, ఎడ్యుకేషనల్, సోషల్, రియల్ మనీ గేమ్స్ అని నాలుగు రగాలు వర్గీకరిస్తుంది.

రియల్ మనీ గేమ్స్ ను ఆఫర్ చేయొద్దు, వాటికి సహకారం అందివొద్దు.. అడ్వర్టైజ్‌మెంట్‌నూ నిషేధించారు. బ్యాంకులు కూడా వీటి లావాదేవీలు చేయకూడదు. రియల్ మనీ గేమ్స్ నిర్వహిస్తే మూడేండ్ల జైలు లేదా రూ.1 కోటి జరిమానా విధిస్తారు. రెండూ కూడా విధించవచ్చు. వీటిని అడ్వర్టైజ్ చేస్తే రెండేండ్ల జైలు, రూ.50 లక్షల ఫైన్. మళ్లీమళ్లీ చేస్తే ఐదేండ్ల జైలు, రూ.2 కోట్ల ఫైన్ విధిస్తారు. ఇవి కాగ్నిజబుల్, నాన్-బెయిలబుల్ నేరాలు. వీటిని ఆడేవారిని బాధితులుగా పరిగణిస్తారు.

# బీజేపీ అంటే అంత భయమెందుకు..

కాంగ్రెస్ సర్కార్‌కు బీజేపీ అంటే అంత భయమెందుకని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. శుక్రవారం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు చేవెళ్ల వెళ్తున్న రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావును అరెస్ట్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా అరుణాచల్ ప్రదేశ్ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం బాటలోనే కాంగ్రెస్ నడుస్తోందని ఆరోపించారు. జీహెచ్ఎంసీ పరిధిలో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తే.. బీజేపీ కార్యకర్తలను అక్రమంగా అరెస్టులు చేసి తమ వైఫల్యాలను కాంగ్రెస్ కప్పిపుచ్చుకోవాలనుకుంటోందని కామెంట్ చేశారు.

అసలు కాంగ్రెస్ సర్కార్‌కు బీజేపీ అంటే అంత భయమెందుకని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన చేస్తున్న బీజేపీ కార్యకర్తలు, కార్పొరేటర్లను అరెస్ట్ చేయడం సిగ్గుచేటని అన్నారు. అరెస్ట్ చేసిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తో పాటు కార్యకర్తలు, కార్పొరేటర్లందరినీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రేవంత్ ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వార్నింగ్ ఇచ్చారు.

# కేసీఆర్, హరీష్‌రావుకు హైకోర్టులో బిగ్ షాక్!

అసెంబ్లీలో ప్రవేశ పెట్టాకే చర్యలు తీసుకుంటామని చెప్పారు. అసెంబ్లీలో చర్చించిన తర్వాత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. కమిషన్ రిపోర్టుపై అసెంబ్లీలో చర్చిస్తామన్నారు. పిటిషనర్స్ ఇద్దరు ప్రస్తుత ఎమ్మెల్యేలుగానే ఉన్నారన్న ఏజీ.. పిటిషనర్లపై అవినీతి ఆరోపణలు ఉన్నాయని – చెప్పారు. అసెంబ్లీలో చర్చ తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయని కోర్టుకు వివరణ ఇచ్చారు –నిరంజన్‌రెడ్డి..

కమిషన్ రిపోర్టు ఇంకా తమకు అందలేదన్న –చీఫ్ జస్టిస్.. కమిషన్ నివేదికను వెబ్ సైట్లో అప్లోడ్ చేయడాన్ని తప్పుబట్టారు. ఒకవేళ వెబ్ సైట్లో ఉంటే రిపోర్టును వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు. ఈ సందర్భంగా నివేదికను ప్రభుత్వం ఎక్కడా పబ్లిక్ డొమైన్‌లో పెట్టలేదని చెప్పారు ఏజీ. ఇరు తరపున వాదనలు విన్న హైకోర్టు.. కమిషన్ రిపోర్టుపై అసెంబ్లీలో చర్చ ఉన్నందున పిటిషనర్లు కోరినట్టు స్టే ఇవ్వలేమని చెప్పింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# కేటీఆర్ క్యారెక్టర్ లేనివాడు..

ఈ సమయంలో కేటీఆర్ అమ్మమ్మ, తాతయ్య ఉండి ఉంటే.. అతడి చెంపపై కొట్టేవారన్నారు. కేసీఆర్ కుటుంబమంతా డ్రామా ఆర్టిస్టులని ఎద్దేవా చేశారు. తన ప్రశ్నలకు సమాధానం చెప్పే పరిజ్ఞానం కేటీఆర్‌కి ఉందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటుంబానికి క్యారెక్టర్ లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇవ్వక పోతే మీరెవరో ప్రజలకు కూడా తెలియక పోయేదని వ్యంగ్యంగా అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నీకు చిల్లర పార్టీ అయిందా? అంటూ కేటీఆర్‌పై నిప్పులు చెరిగారు. నీ కుటుంబమంతా.. సోనియా గాంధీ ఇంటికి వెళ్లినప్పుడు చిల్లర పార్టీ అనిపించ లేదా? అంటూ కేటీఆర్‌కు ఈ సందర్భంగా జగ్గారెడ్డి చురకలంటించారు.

కేసీఆర్ కుటుంబం.. రాజకీయంగా వెలుగుతుందంటే అందుకు కారణం కాంగ్రెస్ పార్టీనే అని ఆయన వివరించారు. కాంగ్రెస్ వల్లే తెలంగాణ వచ్చిందని కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విషయాన్నికేటీఆర్ అప్పుడే మర్చిపోయాడా? అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ రాజకీయ పాఠాలు నేర్చుకున్నది కాంగ్రెస్ పార్టీ నుంచే కదా అని ఆయన వివరించారు. కాంగ్రెస్ థర్డ్ క్లాస్ అయితే మీ నాన్న కేసీఆర్ కూడా థర్డ్ క్లాస్ అయినట్టేనంటూ కేటీఆర్ తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రను కేసీఆర్‌ను అడిగి తెలుసుకోవాలంటూ కేటీఆర్‌కు ఈ సందర్భంగా సూచించారు. తెలంగాణ బిడ్డ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాల్సింది పోయి కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తారా? అవకాశవాద రాజకీయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయంటూ ఈ సందర్భంగా కేసీఆర్, కేటీఆర్ వైఖరులను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఎండగట్టారు.

## ప్రజలకు అర్థమైంది.. వారి పతనం ప్రారంభమైంది



మాజీ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదని, ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఫైర్ అయ్యారు. కేసీఆర్ ముందుచూపు, పాలన అంటే ఏంటో జనాలకు ఇప్పుడు అర్థమైందని.. రైతును అరిగోస పెడుతున్న వారి పతనం ప్రారంభమైందన్నారు. నాడు కేసీఆర్ యూరియా కోసం ముందస్తు ప్రణాళికలు రూపొందించారన్నారు. వ్యవసాయ అధికారుల నుంచి రైల్వే శాఖ వరకు కేసీఆర్ స్వయంగా సమన్వయం చేశారని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

'రైతును అరిగోస పెడుతున్న వారి పతనం ప్రారంభమైంది. కేసీఆర్ ముందుచూపు, పాలన అంటే ఏంటో ప్రజలకు ఇప్పుడు అర్థమైంది. చిల్లర రాజకీయాలు చేసే అసమర్థుల వల్లే రైతులకు ఈ కష్టాలు వచ్చాయి. వందేళ్ల విజన్ ఉన్న కేసీఆర్‌కు, బూతులు మాట్లాడే వారికి తేడా ప్రజలకు అర్థమైంది. నాడు కేసీఆర్ యూరియా కోసం ముందస్తు ప్రణాళికలు రూపొందించారు. వ్యవసాయ అధికారుల నుంచి రైల్వే శాఖ వరకు కేసీఆర్ స్వయంగా సమన్వయం చేశారు. యూరియా కోసం ప్రత్యేకంగా గూడ్స్ ట్రెయిన్లు, లారీలు ఏర్పాటు చేయించారు. గ్రామాల్లోనే యూరియా సరఫరా చేసేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి నెలకొంది' అని కేటీఆర్ ఫైర్ అయ్యారు.

ఆగస్టు మొదటి వారం నుంచి వర్షాలు కురుస్తుండటంతో రైతులకు యూరియా ఆవశ్యకత ఏర్పడింది. వరి, పత్తి, కందులు, మొక్కజొన్న, మిర్చి, బంతి లాంటి పంటలకు యూరియా వేసే సమయం కాబట్టి రైతులు ఎగబడుతున్నారు. సహకార సంఘాలు, ప్రైవేటు డీలర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. డిమాండుకు సరిపడా ఎరువులు లేకపోవడంతో.. దుకాణాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు.కొన్నిచోట్ల రైతులు యూరియా కోసం వారం రోజులుగా పట్టాపాస్ పుస్తకాలు, చెప్పులు వరుసలో పెడుతున్నారు. ఇంకొందరైతే అక్కడే నిద్రిస్తున్నారు కూడా.

# ఉప రాష్ట్రపతి అభ్యర్థి పై అమిత్ షా సంచలన ఆరోపణలు




వచ్చే నెలలో జరగబోయే ఉప రాష్ట్రపతి ఎన్నికలకు సర్వం సిద్ధం అయింది. ఇందులో భాగంగా ఇప్పటికే అధికార, విపక్షాలు తమ అభ్యర్థులను ప్రకటించడమే కాకుండా నామినేషన్ కూడా వేశారు. ఈ నేపథ్యంలో ఉప రాష్ట్రపతి ఎన్నికలు హీట్ ఎక్కుతున్నాయి. ఈ క్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా .. ప్రతిపక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నక్సలిజానికి 'సహాయం' చేస్తున్నారని అమిత్ షా ఆరోపించారు. శు క్రవారం మధ్యాహ్నం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి ఉపాధ్యక్ష అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి నక్సలిజానికి 'మద్దతు' ఇస్తున్నారని ఆరోపించారు. ఆయన సల్వా జుడుం తీర్పును వెలువరించకపోతే, దేశంలో తీవ్రవాద వామపక్ష ఉద్యమం 2020 కి ముందే ముగిసి ఉండేదని ఈ సందర్భంగా అమిత్ షా గుర్తు చేశారు.

# ఆపరేషన్ సింధూర్ వల్లే యూరియా ఆలస్యమైంది

మొదటి పేజీ తరువాయి



రైతులందరికి సరిపడే యూరియాను వారం రోజుల్లో అందిస్తామన్నారు. కొంత మంది యూరియాను కృత్రిమ కొరత సృష్టిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన ఆదేశించారు. రాజకీయ నాయకుల తప్పుడు ఆరోపణలను నమ్మవద్దని.. అలాగే ఆందోళన చెంద వద్దంటూ రైతులకు సూచించారు. ఇక ఫ్లెక్సీల కోసం దిగజారి రాజకీయం తాము చేయమని స్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు పనులు చేసే వారికి వచ్చే ఎన్నికల్లో డిపాజిట్ సైతం రాదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు జోస్యం చెప్పారు.రాష్ట్రాల మధ్య వివక్ష చూపుతున్నారంటూ ప్రధాని మోదీపై కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్రాల్లో ఎవరు అధికారంలో ఉన్నా కేంద్ర ప్రభుత్వం సమ దృష్టితో.. సమన్యాయం చేస్తుందని తెలిపారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీ భవనానికి రూ. 20 లక్షలు, అంగన్వాడీ కేంద్రానికి రూ. 10 లక్షలు నిధులను కేంద్రం విడుదల చేస్తుందని చెప్పారు. సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్, దుబ్బాక, సిద్దిపేట నియోజక వర్గాల్లో 26 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 2. 8 కోట్లు కేటాయించారని వివరించారు.

కాంగ్రెస్ నాయకులు పనుల జాతర పేరిట కొబ్బరి కాయలు కొడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. కేంద్రం ఇచ్చే నిధులను వారు ఎలా ఖర్చు చేస్తారని ప్రశ్నించారు. వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. మెదక్ జిల్లాలోని 27 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 2. 10 కోటలు నిధులు మంజూరు చేశామని వివరించారు. మెదక్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలో 56 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 4. 6 కోట్ల నిధులు కేంద్రం విడుదల చేసిందని గుర్తు చేశారు. పనుల జాతర పేరిట రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించే పనుల్లో 75 శాతం నిధులు కేంద్రం ఇచ్చిందని.. మిగిలిన 25 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.

# పదేళ్లు ఉద్యోగాలు ఇవ్వలేదు.. పైగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు!




బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉండి ఉద్యోగాలు ఇవ్వలేదని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుంటే తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు చూసి బీఆర్ఎస్ నేతలు ఓర్వలేకపోతున్నారన్నారు. బీఆర్ఎస్ వాళ్లను చూసి నవ్వాలో, ఏడవాలో అర్థం కావడం లేదని విమర్శించారు. మెకానికల్ లైఫ్ కాదు.. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య మానవ సంబంధాలే ఉండాలని తాము చూస్తున్నామన్నారు. ఉద్యోగ అవకాశాల ద్వారా పేదరికాన్ని జయించవచ్చని పేర్కొన్నారు. సీఎస్ఆర్ నిధులతో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెప్పపాటు కూడా విద్యుత్ పోకుండా చర్యలు చేపడుతున్నాం అని భట్టి చెప్పుకొచ్చారు.

హైదరాబాద్‌లో నిర్వహించిన ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. 'విద్య ద్వారా సామాజిక, ఆర్థిక వెనుకబాటును జయించవచ్చు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నాం. 2600 మంది విద్యార్థులు చదువుకునేలా వసతులు కల్పిస్తున్నాము. గురుకులాల విషయంలో ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికలతో ముందుకు వెళ్తోంది. ఆనాడు భూములు ఇచ్చింది ఇందిరమ్మే. ఇప్పుడు మీకు ఉద్యోగాలు ఇస్తుంది మా ప్రభుత్వమే. 2013లో భూసేకరణ లాంటి గొప్ప చట్టం తెచ్చారు. ఆ చట్టం వల్లనే ఇప్పుడు మీకు న్యాయం చేస్తున్నాం. 500 మంది నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తున్నాం' అని భట్టి చెప్పారు.

'యాదాద్రి పవర్ ప్లాంట్‌పై ఎన్ని సార్లు సమీక్ష చేశాం. వారం వారం పని ప్రగతి చూశా. అందుకే రెండు యూనిట్లు ప్రజలకు అంకితం చేయగలిగాం. యాదాద్రి పవర్ ప్లాంట్ జనవరి వరకు పూర్తిగా ప్రజలకు అంకితం చేస్తాం. భూసేకరణ నిధులకి ఇబ్బంది లేదు. రోడ్డు కోసం భూసేకరణ చేస్తే.. 24 గంటల్లో నిధులు ఇస్తాం. కాంగ్రెస్ వస్తె కరెంట్ ఉండదు అని ప్రచారం చేశారు. ప్రచారం చేసిన వాళ్లకు, ఉన్నది లేనట్టు చెప్పడం అలవాటు. కరెంట్ అంటే కాంగ్రెస్. నాగార్జున సాగర్ కట్టి.. జపాన్ నుంచి కంపనీలు పిలిచి కరెంట్ ఉత్పత్తి చేశాం. ఇప్పటికి కూడా అదే లేటెస్ట్ టెక్నాలజీ. కాంగ్రెస్ అధికారం లోకి రాగానే.. ఎనర్జీ పాలసీ తెచ్చింది. ఏ రాష్ట్రంలో కూడా 29 లక్షల వ్యవసాయ పంపు సెట్లు లేవు. 51 లక్షల మంది ఇండ్లకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నాం. 17 వేల కోట్లు విద్యుత్ శాఖకు ఈ ప్రభుత్వం కడుతుంది' అని తెలిపారు.

'ఓ వ్యక్తి నాకు ఒకటి పంపారు. ఉద్యోగాలు పొందే వారికి కోట్లు ఖర్చు చేసి నియామకాలు చేయడం అవసరమా అని అడిగాడు. అందరిని పిలిచి.. మీకు ఉద్యోగ పత్రాలు ఇవ్వడం అంటే మానవ సంబంధాలు పెంచుకోవడం లాంటిది. మిషన్ లాగా.. మెకానికల్ లైఫ్ కాదు. మా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య మానవ సంబంధాలే ఉండాలని చూస్తున్నాం. బీఆర్ఎస్ పదేళ్లు ఉద్యోగాలు ఇవ్వలేదు, మేము ఇస్తుంటే తప్పుడు ప్రచారం చేస్తోంది. బీఆర్ఎస్ వాళ్లను చూసి నవ్వాలో లేదా ఏడవాలో అర్థం కావడం లేదు' అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు.

# ఆధార్ కార్డు ప్రభుత్వం జారీ చేసిందే కదా.. ఎన్నికల సంఘం అంగీకరించాల్సిందే: సుప్రీం కోర్టు



ప్రభుత్వం జారీ చేసిన ఆధార్ కార్డును లిస్టులో యాడ్ చేయాల్సిందిగా ఎన్నికల కమిషన్ కు సూచించింది.

బీహార్ లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరున ఓటర్ లిస్టు నుంచి దాదాపు 65 లక్షల మంది పేర్లు తొలగించిన విషయం తెలిసిందే. ఈ అంశంపై నమోదైన పిటిషన్లపై శుక్రవారం విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. ఓటర్ల జాబితాలో డిలీట్ అయిన వారి పేర్లు మళ్లీ నమోదు చేసేందుకు ఎన్నికల సంఘం సూచించిన 11 గుర్తింపు పత్రాలలో ఏదో ఒకటి జత చేయాలి లేదా ఆధార్ కార్డును సబ్మిట్ చేసి నమోదు చేసుకోవచ్చునని సూచించింది.

రాజకీయ పార్టీలకు సూచనలు:

ఈ సందర్భంగా బీహార్ లో రాజకీయ పార్టీల వ్యవహారంపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఓటర్ లిస్టు నుంచి 65 లక్షల ఓట్లను తొలగించారని ఆందోళన చెందుతున్న పార్టీలు.. ఓటర్లకు ఆధార్ కార్డు లేదా ఇతర కార్డులతో మళ్లీ నమోదు చేసుకునేందుకు పార్టీలు ఎందుకు సహాయం చేయడం లేదని ప్రశ్నించింది. ఈ విషయంలో బూత్ లెవల్ ఏజెంట్లు ఏం చేస్తున్నారని మండి పడింది.

బీహార్ లో ఉన్న 12 పొలిటికల్ పార్టీలు.. ఓటర్లకు సహాయం చేసేందుకు పార్టీ కార్యకర్తలను ఆదేశించాలని సూచించింది. ఎన్నికల కమిషన్ ఫామ్ 6 లో సూచించిన విధంగా 11 డాక్యుమెంట్లు లేదా ఆధార్ కార్డుతో డిలీట్ అయిన ఓటర్లు మళ్లీ నమోదు చేసుకునేందుకు కార్యకర్తలు సహాయం చేయాల్సిందిగా ఆదేశించింది.

# రాష్ట్రానికి యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వం విఫలం




### బీజేపీ పాలనలో వ్యవసాయ రంగం నిర్వీర్యం

### ఆందోళనతో రోడ్డెక్కుతున్న అన్నదాతలు

మోత్కూర్ ,22 ఆగస్టు (క్రాంతి న్యూస్): రాష్ట్రానికి యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, రైతుల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ....యూరియా కోసం రైతులు పొలాలను వదలి క్యూలైన్లలో నిలబడుతున్నారని, తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు ఎంపీలు ఉండి కూడ రాష్ట్ర రైతులకు ఒరిగిందేమి లేదని, సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా ప్రయత్నాలు మాని బీజేపీ నేతలు రాజకీయ విమర్శలు చేస్తున్నారని విమర్శించ్చారు. వ్యవసాయ రంగంపై సరియైన అవగాహన లేని పాలకుల తీరు కారణంగా రైతులు అందోళన చెందుతున్నారని, రైతుల సంక్షేమం కోసమే తమ ప్రభుత్వం ఉందని గొప్పలు చెప్పుకునే మోడీ ప్రభుత్వం, రైతులకు అవసరమైన ఎరువులు, పురుగుల మందులు, విత్తనాల కోసం రైతులు రోడ్డెక్కకుండా చూడాలని కోరారు. ఎరువులపై సబ్సిడీని భారంగా బావించిన మోడీ సర్కార్ బడ్జెట్లో నిధులను తగ్గించి రైతుల దృష్టి మళ్లించేందుకు పర్యావరణం ప్రజల ఆరోగ్యం అనే శుభాషితాలతో పకృతిసేద్యం సేంద్రియ సాగు, జీరా ఎరువుల ముసుగులో రాష్ట్రానికి ఎరువుల కేటాయింపులో కోతలు విధించి, తాము పాలిస్తున్న రాష్ట్లలకు ఒక విధానం విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో మరో విధానం అవలంభిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై వివక్షతకు తావివ్వకుండా తక్షణమే రాష్ట్రానికి రావలసిన యూరియా సరఫరా చేసి, రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారులి లిఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, పిట్టల చంద్రయ్య, దడిపల్లి సైదులు తదితరులు ఉన్నారు.

# వైద్య విద్యార్థులకు గుడ్ న్యూస్..

## 1623 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల



హైదరాబాద్ ,22 ఆగస్టు (క్రాంతి న్యూస్): తెలంగాణ వైద్య విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఆరోగ్యశాఖలో మరోసారి ఉద్యోగాల జాతర మొదలైంది. ఈ మేరకు శు క్రవారం 1623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేట్కసింది. ఇందులో తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని హాస్పిటల్స్‌లో 1616, ఆర్టీసీ హాస్పిటల్‌లో 7 పోస్టులు ఉన్నాయి. దరఖాస్తులకు సెప్టెంబర్ 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ గడువు ఇస్తూ ఉత్తర్వుల్లో పేర్కొంది. దీంతో తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లోని హాస్పిటళ్లలో స్పెషలిస్ట్ డాక్టర్ల సంఖ్య పెరగనుంది. జిల్లా, ఏరియా హాస్పిటళ్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో వైద్య సేవలు మరింత మెరుగు అవనున్నాయి. మరోవైపు పల్లెలకు స్పెషాలిటీ వైద్య సేవలు చేరువ కానున్నాయి. ఆరోగ్యశాఖలో ఇప్పటికే సుమారు 8 వేల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసిన విషయం తెలిసిందే. మరో 7 వేల పోస్టులకు భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు.

## మన ఊరు- మన దుకాణం నినాదంతో మార్వాడీల వ్యాపారాలపై వ్యతిరేకంగా స్థానిక వ్యాపారులు నిరసన ర్యాలీ




మోత్కూర్ ,22 ఆగస్టు (క్రాంతి న్యూస్): మోత్కూరు పట్టణంలోని శు క్రవారం ఓయూ జేఏసీ పిలుపు మేరకు మన ఊరు –మన దుకాణం నినాదంతో మార్వాడీల వ్యాపారాలపై వ్యతిరేకంగా స్థానికులు వ్యాపారులు నిరసన ర్యాలీని నిర్వహించారు. స్థానిక వ్యాపార సంఘాలు అందరు కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి,అంబేద్కర్ చౌరస్తా వద్ద నినాదాలు చేస్తూ, నిరసన ర్యాలీ తీశారు. మన వ్యాపారాలను ప్రోత్సహించాలని మార్వాడి వ్యాపారాలను వ్యతిరేకించాలని నినాదాలు చేశారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి ర్యాలీ ప్రారంభం జరిగిన కొద్దిసేపటికి పోలీసులు చేరుకొని, నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసే అనుమతులు లేవని ర్యాలీని అడ్డుకొని వారిని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా స్థానిక వ్యాపారస్తులు మాట్లాడుతూ, మన ఊరు మన వ్యాపారం నినాదం తోనే శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. వారి వ్యాపారాల వల్ల మా వ్యాపారాలు తీవ్రంగా నష్టపోతున్నాయని అన్నారు. స్థానిక వ్యాపారులు జిఎస్టి బిల్లుతో వ్యాపారం చేస్తుంటే మార్వాడి వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి జిఎస్టి, లేకుండా బిల్లులు ఇవ్వకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. మార్వాడీల వలన స్థానిక వ్యాపారులు ఆర్థిక నష్టాలు ఎదుర్కొంటున్నారని, మన ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయన్నారు. అందుకే మన ఊరు –మన దుకాణం కోసం మేము పోరాడుతున్నాం అని, వారు తెలిపారు.అయితే, పోలీసులు ప్రజా శాంతి భద్రతలు కాపాడటమే తమ ధ్యేయమని, ఎవరి భావాలు దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని వారు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మొబైల్, క్లాత్, గోల్డ్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్స్, హార్డ్వేర్ & సిమెంట్, కిరాణం యూనియన్లు,తదితరులు పాల్గొన్నాయి.

## చిన్నారిని ఆశీర్వదించిన డా.గాదరి కిశోర్ కుమార్



మోత్కూర్ ,22 ఆగస్టు (క్రాంతి న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలోని పాటిమట్ల క్రాస్ రోడ్డు లక్ష్మి నర్సింహా స్వామి పంక్షన్ హాల్లో బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు గనగాని రాజేష్ గౌడ్ కుమారుడు నిహాన్ష్ గౌడ్ మొదటి పుట్టినరోజు వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ మరియు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మినర్సింహా రెడ్డి మోత్కూర్ మండల పార్టీ పొన్నబోయిన రమేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకోబ్ రెడ్డి. కొండ సోమల్లు.తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండను తాకిన మార్వాడి వ్యతిరేక ఉద్యమం




నీలగిరి,22 ఆగస్టు (క్రాంతి న్యూస్):తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ పట్టణంలో జరుగుతున్న మర్వాడి వ్యతిరేఖ ఉద్యమం నల్లగొండను కూడా తాకింది. తెలంగాణ రాష్ట్ర బంద్ కోరుతూ ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా శు క్రవారం నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వ్యాపారస్తులు, జిల్లా కేంద్రంలోని అన్ని మొబైల్ దుకాణాలతో పాటు శానిటరీ, ఎలక్ట్రికల్, కిరాణ అసోసియేషన్, ఎలక్ట్రికల్స్, హార్డ్‌వేర్ అసోసియేషన్, వస్త్ర దుకాణాలు, స్టీల్, సిమెంట్ అసోసియేషన్, స్వర్ణకారులు, చెప్పుల దుకాణాలు, హేయిర్ సెలూన్స్, రెడీమేడ్ దుకాణాలు, అన్ని వ్యాపార సముదాయాల వారు స్వచ్ఛందంగా బంద్ చేసి నిరసనలో పాల్గొన్నారు. మార్వాడీలు నకిలీ వస్తువులను తీసుకువచ్చి ప్రజలను మోసం చేయడమే కాకుండా, నిరుద్యోగుల పొట్ట కొడుతున్నారని ఆరోపిస్తూ వందలాది మంది జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.

ర్యాలీకి అనుమతి లేదంటూ నల్లగొండ టూ టౌన్ ఎస్ఐ వై.సైదులు ర్యాలీని అడ్డుకున్నారు. దీంతో స్థానిక వ్యాపారులకు, పోలీసులకు మధ్య వాగ్వాదం చేటుచేసుకుంది. తెలంగాణ బచావో.. మార్వాడి హఠావో, మార్వాడి గో బ్యాక్ అంటూ, పోలీసులు సహకరించాలని, తమ పొట్టలు కొట్టవద్దంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో అక్కడి వాతావరణం ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు నిరసనకారులను అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

అనంతరం మొబైల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అరెస్టులతో గో బ్యాక్ మార్వాడి ఉద్యమాన్ని ఆపలేరన్నారు. తెలంగాణలో బతకాలంటే తెలంగాణ ఉనికిని చాటుతూ మార్వాడీలు బతకాల్సిందేనన్నారు. హెూల్‌సేల్ వ్యాపారాలు చేసే మార్వాడీలకు తెలంగాణలో స్వాగతమిస్తామని, స్థానిక వ్యాపారస్తుల పొట్ట కొట్టడానికి వచ్చిన రిటైల్ వ్యాపారులను మాత్రం తరిమి కొడతామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం చొరవ తీసుకుని మార్వాడీల అరాచకాలను నియంత్రించాలన్నారు. మార్వాడీల అరాచకాలను తట్టుకోలేక ఎంతోమంది చిరు వ్యాపారస్తులు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మొబైల్ షాప్స్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ, ఎండీ అబ్దుల్ సమీ, ఖలీమ్, కరుణాకర్ రెడ్డి, మందడి రాంరెడ్డి, శేఖర్, స్టార్ మొబైల్ అజీజ్, వివిధ సంఘాల నాయకులు, ఎలక్ట్రిక్ షాపుల నిర్వాహకులు, ఎంటీ మార్కెట్ నిర్వాహకులు, వైశ్యులు పాల్గొన్నారు.

## మారిన ప్యాసింజర్ రైళ్ల నంబర్లు



హైదరాబాద్,22 ఆగస్టు (క్రాంతి న్యూస్):దక్షిణమధ్యరైల్వే పరిధిలోని వివిధ మార్గాల్లో నడుస్తున్న ప్యాసింజర్ రైళ్ల నంబర్లలో మార్పులు చోటుచేసుకోనున్నాయి. అలాగే, కొన్ని ప్యాసింజర్ రైళ్లకు ప్రస్తుతం ఉన్న ఐసీఎఫ(ఇండియన్ కోచ్ ఫ్యాక్టరీ) కోచ్‌ల స్థానంలో డెమో, మెమూ కోచ్‌లను ఏర్పాటు చేయాలని రైల్వే ఉన్నతాధికారులు నిర్ణయించారు. ప్రస్తుతం 57601/57602 నంబర్లతో కాచిగూడ-వాడి మధ్య నడిచే ప్యాసింజర్ రైళ్లకు ఇకపై 67785/67786 నంబర్లను కేటాయించారు. ఈ మార్పులు ఈనెల 25నుంచి అమలుకానున్నాయి. అలాగే, 77647/77648 నంబర్లతో కాచిగూడ- రాయచూర్ మధ్య నడిచే ప్యాసింజర్ రైళ్లకు 67787/67788 నంబర్లను కేటాయించారు. 26వ తేదీనుంచి ఈ మార్పు జరగనుంది. మరోవైపు మిర్యాలగూడ-కాచిగూడ ప్యాసింజర్ (77648)రైలు గతంలో ఉదయం 10గంటలకు చేరుకునేది. తాజాగా ఆ సమయాన్ని 10.20గంటలకు పొడిగించారు. కాచిగూడ-వాడి ప్యాసింజర్ కు ఐసీఎఫ్ రేక్ బదులుగా మెమూ రేక్‌ను, కాచిగూడ-రాయచూర్ మధ్య తిరిగే ప్యాసింజర్‌కు డెమో రేక్ బదులుగా మెమూ రేక్‌ను వినియోగించాలని దక్షిణమధ్యరైల్వే నిర్ణయించింది.

## పోలీసు సోదరులారా ప్రతి ఎస్సై, సీఐ, డీఎస్పీల పేరు రాసి పెట్టుకుంటాం!




అచ్చంపేట ,22 ఆగస్టు (క్రాంతి న్యూస్): తెలంగాణ పోలీసులపై నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. పోలీసులు సీఎం రేవంత్ రెడ్డికి బానిస అయ్యారని విమర్శించారు. సీఎం గురించి సోషల్ మీడియాలో ఎవరు మాట్లాడినా.. ఉదయనే వారి ఇంటి ముందు పోలీసులు ఉంటున్నారని ఎద్దేవా చేశారు. కందనూలు ప్రాంతంలో పనిచేసిన ప్రతి ఎస్సై, సీఐ, డీఎస్పీల పేరు రాసి పెట్టుకుంటాము అని హెచ్చరించారు. తమ కార్యకర్తలను ఇబ్బంది పెట్టే పోలీసులు భూమి మీద ఉన్నా, ఆకాశంలో ఉన్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని వార్నింగ్ ఇచ్చారు. అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో మర్రి జనార్దన్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.

'పోలీసులు రేవంత్ రెడ్డికి బానిస అయ్యారు. ముఖ్యమంత్రి గురించి సోషల్ మీడియాలో ఎవరు మాట్లాడినా ఉదయనే వారి ఇంటి ముందు పోలీసులు ఉంటున్నారు. పోలీసు సోదరులను హెచ్చరిస్తున్నా.. కందనూలు ప్రాంతంలో పనిచేసిన ప్రతి ఎస్సై, సీఐ, డీఎస్పీల పేరు రాసి పెట్టుకుంటాము. మా కార్యకర్తలను ఇబ్బంది పెట్టే పోలీసులు భూమి మీద ఉన్నా, ఆకాశంలో ఉన్నావదిలిపెట్టే ప్రసక్తే లేదు. పోలీసులకు హెచ్చరిస్తున్నా.. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కల, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాలేడు. రాష్ట్రంలో రాబోయే 20 ఏళ్ల వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఉండదు' అని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు.

'పోలీసు సోదరులారా.. అనవసరంగా కాంగ్రెస్ నేతల మాటలు నమ్మి మీ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చుకోకండి. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి విరుద్ధంగా కాంగ్రెస్ కార్యకర్తలుగా పోలీసులు పని చేస్తున్నారు. పోలీసులు తస్మాత్ జాగ్రత్త.. నేను మిమ్మల్ని హెచ్చరిస్తున్నా. న్యాయం ఎటు వైపు ఉంటే అటువైపు మీరు ఉండాలి. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో మాకు స్వేచ్ఛ లేదా?. ఈ ప్రజాస్వామ్యంలో ఎవరు ఎవరి గురించైనా అసభ్యంగా మాట్లాడకుండా ఏదైనా మాట్లాడొచ్చు' అని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అని హెచ్చరించారు.

# ఏపీలో కొత్త క్రికెట్ స్టేడియాలు.. ఆ మూడు ప్రాంతాల్లో.. మారిపోనున్న రూపురేఖలు.!



ఏపీ,22 ఆగస్టు (క్రాంతి న్యూస్):ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్రీడా రంగం అభివృద్ధి దిశగా మరో అడుగు ముందుకు పడింది. రాష్ట్ర రాజధాని అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే అమరావతిలో అతిపెద్ద క్రికెట్ స్టేడియం నిర్మాణం దిశగా అడుగులు పడుతున్నాయి. అమరావతిలో నిర్మించే క్రికెట్ స్టేడియం దేశంలోని అతిపెద్ద క్రికెట్ స్టేడియాలలో ఒకటిగా నిలవనుంది. ఆ దిశగా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రణాళికలు రచిస్తోంది. అందులో భాగంగా అమరావతిలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి 40 ఎకరాల భూమి కేటాయించాలని ఏసీఏ ఇప్పటికే ఏపీ ప్రభుత్వాన్ని కోరింది.అమరావతిలో నిర్మించే క్రికెట్ స్టేడియాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తామని.. దేశంలోని అత్యుత్తమ క్రికెట్ మైదానాలలో ఒకటిగా తీర్చిదిద్ది, ఎక్కువ అంతర్జాతీయ మ్యాచ్‌లు జరిగేలా చూస్తామని ఏసీఏ సెక్రటరీ, ఎంపీ సానా సతీష్ వెల్లడించారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో క్రికెట్ స్టేడియం నిర్మించడానికి కనీసం రూ.300 కోట్లు అవసరం అవుతుందని సానా సతీష్ అంచనా వేశారు.

అమరావతి క్రికెట్ స్టేడియంతో పాటుగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో క్రికెట్ స్టేడియాలు నిర్మించనున్నట్లు ఏసీఏ సెక్రటరీ సానా సతీష్ వివరించారు. ప్రస్తుతం మంగళగిరి, మూలపాడు (విజయవాడ), విజయనగరం, విశాఖపట్నం, అనంతపురంలో క్రికెట్ స్టేడియాలు ఉన్నట్లు ఆయన వివరించారు. తొలి విడతలో తిరుపతి, నెల్లూరు, కర్నూలులో పెద్ద స్టేడియాలు నిర్మించనున్నట్లు టైమ్స్ ఆఫ్ ఇండియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వివరించారు. ఈ మూడు చోట్ల ఇప్పటికే భూ సేకరణ పూర్తైందని వివరించారు. వచ్చే మూడేళ్లల్లోగా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో క్రికెట్ మైదానాలను అభివృద్ధి చేస్తామని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సానా సతీష్ వెల్లడించారు.మరోవైపు అమరావతి క్రికెట్ స్టేడియాన్ని.. మల్టీ ఈవెంట్ స్టేడియంగా తీర్చిదిద్దనున్నట్లు సానా సతీష్ వెల్లడించారు. 60 వేల సీట్ల సామర్థ్యంతో దీనిని నిర్మించే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. విశాఖపట్నం క్రికెట్ స్టేడియం 17 ఏళ్ల నాటిదని.. అందులో కనీస సౌకర్యాలు కూడా దెబ్బతింటే.. మూడు నెలల్లో మరమ్మత్తులు చేసినట్లు గుర్తు చేశారు. మరోవైపు విజయనగరం, అనంతపురం, మూలపాడులో అకాడమీలు నెలకొల్పనున్నట్లు వెల్లడించారు. ప్రతి అకాడమీలోనూ 40 నుంచి 50 మంది ప్లేయర్లకు ట్రైనింగ్ ఇచ్చేలా సౌకర్యాలు, ట్రైనర్లు, కోచ్‌లు, ఫిజియోలను అందుబాటులో ఉంచుతామని వివరించారు.

# ఏపీకి ఆర్థిక తోడ్పాటు అందించండి.. కేంద్రానికి సీఎం విజ్ఞప్తి..



హస్తిన పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. కేంద్రం నుంచి ఆర్థిక తోడ్పాటును కోరారు.. "సాస్కి" పథకంతో పాటు, "మిషన్ పూర్వోదయ" పథకం కింద ఏపీకి నిధులు కేటాయించాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు.. "సాస్కి" పథకం ద్వారా రాష్ట్రాలకు "మూలధన పెట్టుబడి" కోసం 50 ఏళ్ల పాటు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయనుంది కేంద్రం.. రాష్ట్రాల్లో ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేసుకునేలా వడ్డీలేని రుణాలను మంజూరు చేస్తుంది కేంద్ర.. ఆయా పర్యాటక కేంద్రాలకు రహదారుల నిర్మాణం, నాణ్యత ప్రమాణాలతో కూడిన వసతులు, సమర్థవంతమైన నిర్వహణ, పర్యాటక ప్రాంతాల్లో ఉండాల్సిన ఇతరత్రా సౌకర్యాల అభివృద్ధి కోసం ఈ నిధులను ఖర్చు చేయాల్సి ఉంటుంది.

ఇక, "మిషన్ పూర్వోదయ" పథకం ద్వారా ఈశాన్య ప్రాంత ఆర్థికాభివృద్ధి కోసం కేంద్రం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది.. "మిషన్ పూర్వోదయ"పథకం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ తో పాటు, బీహార్, జార?ండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశాలో పారిశ్రామికాభివృద్ధి కోసం ప్రత్యేక సహాయం చేస్తుంది కేంద్ర ప్రభుత్వం.. "వికసిత్ భారత్" లో భాగంగా అంతగా అభివృద్ధి సాధించని రాష్ట్రాలకు ప్రత్యేక సహాయం చేయాలని "మిషన్ పూర్వోదయ" పథకాన్ని కేంద్ర ప్రారంభించిన విషయం విదితమే కాగా.. ఆర్థికంగా వెనుకబడిన ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థికంగా అన్నివిధాలుగా ఆదుకోవాలని కేంద్రాన్ని కోరుతున్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు..

# చంద్రబాబు జైలులో ఉన్నప్పుడు ఎందుకు అలానే చేయలేదు



ఏపీ ,22 ఆగస్టు (క్రాంతి న్యూస్):ఏపీలో వైఎస్సార్‌సీపీ నేతల విషయంలో కూటమి ప్రభుత్వం కక్షపూరిత వైఖరి అవలంబిస్తోందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం ఆయన రాజమండ్రి సెంట్రల్ జైలులో నిర్బంధంలో ఉన్న తన కుమారుడు, ఎంపీ మిథున్ రెడ్డిని కలిసి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన పెద్దిరెడ్డి మాట్లాడుతూ .. "మిథున్ రెడ్డికి కోర్టు ఆదేశాల ప్రకారం ఇవ్వాల్సిన సదుపాయాలు కూడా సరైన విధంగా అమలు కావడం లేదు. ఇది పూర్తిగా ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందనే విషయానికి నిదర్శనం.

గతంలో జైలు వద్ద పోలీసుల ఆంక్షలు ఎలా ఉండేవో, ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రతి ఒక్కరికీ స్పష్టంగా తెలుస్తోంది" అని అన్నారు. అలాగే చంద్రబాబు నాయుడు సెంట్రల్ జైలులో ఉన్న సమయంలో అప్పటి ప్రభుత్వం ఇలాంటి వ్యవహారం ఎప్పుడూ చేయలేదని గుర్తు చేశారు. "మిథున్ రెడ్డి జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత మరింత బలంగా, సమర్థవంతంగా ప్రజల కోసం పనిచేస్తారని నమ్మకం ఉంది" అని పెద్దిరెడ్డి వ్యాఖ్యానించారు.

# అంబటి చేసిన ఆరోపణలు నీటి మూటలు, నీటి మాటలని తేలిపోయాయి



ఏపీ ,22 ఆగస్టు (క్రాంతి న్యూస్):ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇటీవల వైసీపీ సీనియర్ నేత అంబటి రాంబాబు చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, అవి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి చేసిన దుష్ప్రచారమని ఆయన విమర్శించారు. మంత్రి నిమ్మల మాట్లాడుతూ, "అమరావతిని లేపడానికి పొన్నూరును ముంచేశారంటూ అంబటి చేసిన వ్యాఖ్యలు నీటి మూటలు, నీటి మాటలు మాత్రమే. అసలు విషయాలు వారికి తెలియకపోయినా అబద్ధాలు చెబుతూ భయాందోళనలు సృష్టిస్తున్నారు" అని అన్నారు. గుంటూరు ఛానల్ హెడ్ రెగ్యులేటర్ స్థితి గురించి అడిగితే స్పష్టమైన సమాధానం ఇవ్వలేకపోయారని మంత్రి ఎద్దేవా చేశారు.

అంతేకాదు, చేబ్రోలు, తాడికొండ, మంగళగిరి, పెదకాకాని మండలాల్లో 200 నుండి 300 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైన విషయం కూడా వైసీపీ నేతలకు తెలియదని విమర్శించారు. వైసీపీ నేతలు కేవలం పొన్నూరు గురించే కాకుండా, ప్రకాశం బ్యారేజ్ గేట్లు పనిచేయడం లేదంటూ, బెజవాడ మునిగిపోతుందంటూ, కాపర్ డ్యాం కొట్టుకుపోతుందంటూ, తుంగభద్ర గేట్లు లేవడం లేదంటూ నిత్యం అసత్యాలే ప్రచారం చేస్తున్నారని మంత్రి ఆరోపించారు. "వైసీపీ మీడియా, సోషల్ మీడియా కలిసికట్టుగా ప్రజల్లో భయాన్ని, అనుమానాలను రేకెత్తిస్తూ అశాంతి వాతావరణం సృష్టించడానికి ప్రయత్నిస్తున్నాయి. నేతి బీరకాయలో నెయ్యి ఉండదన్నట్లుగానే వైసీపీ నేతల మాటల్లో నిజాయితీ ఉండదు" అని మంత్రి నిమ్మల రామానాయుడు ఘాటుగా వ్యాఖ్యానించారు.

# బీజేపీ అంటే  బాబు - జగన్ - పవన్ ముగ్గురు మోదీ తొత్తులే : షర్మిల




ఏపీ ,22 ఆగస్టు (క్రాంతి న్యూస్) :ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి.. వైఎస్సార్‌సీపీ తాజాగా తీసుకున్న నిర్ణయం ఆసక్తికరంగా మారింది. ఆ పార్టీ తీసుకున్న స్టాండ్‌పై విమర్శలు వస్తున్నాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించి వైఎస్సార్‌సీపీ ఎన్డీఏ తరఫున పోటీలో ఉన్న రాధాకృష్ణన్‌కు మద్దతు తెలిపింది. ఈ విషయాన్ని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ తెలియజేశారు. అయితే వైఎస్సార్‌సీపీ నిర్ణయంపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఆ పార్టీ ముసుగు తొలగించింది.. బీజేపీ అంటే బాబు, జగన్, పవన్ అంటూ ఘాటుగా ట్వీట్ చేశారు.

'వైఎస్సార్‌సీపీ ముసుగు మళ్లీ తొలగింది. లోనున్న కాషాయ కండువా మరోసారి బయటపడింది. బీజేపీకి బీ–టీం అని నిజ నిర్ధారణ జరిగింది. ప్రధాని నరేంద్ర మోదీ కి దత్తపుత్రుడే అని రాష్ట్ర ప్రజలకు కుండబద్దలు కొట్టినట్లు అర్థం అయ్యింది. ఈ రాష్ట్రంలో ప్రతిపక్షం ముసుగులో ఉన్నది మోదీ  పక్షమేనని తేటతెల్లమైంది. బీజేపీ కోసమే పనిచేసే పక్షమేనని రుజువైంది. అందుకే బీజేపీ అంటే "బాబు – జగన్ – పవన్ ". ముగ్గురు మోదీ తొత్తులే. బీజేపీకి ఊడిగం చేసే బానిసలే. టీడీపీ, జనసేన పార్టీలది తెరమీద పొత్తు. వైఎస్సార్‌సీపీది తెరవెనుక అక్రమ పొత్తు.. వైఎస్సార్‌సీపీతీరు రాష్ట్రంలో కూటమి పక్షాలతో కుస్తీ. ఢిల్లీలో మతపిచ్చి బీజేపీతో దోస్తీ' అంటూ షర్మిల ఘాటుగా స్పందించారు.

'ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయే కూటమి నిలబెట్టిన బీజేపీ అభ్యర్థికి మద్దతు ఇవ్వడానికి వైఎస్సార్‌సీపీకి సిగ్గుండాలి. అవినీతి కేసులకు భయపడి బీజేపీకి మళ్లీ దాసోహం అన్నారు. 5 ఏళ్లు దోచుకుతిన్నది దాచుకోడానికి బీజేపీకి జై కొట్టారు. ఈ దేశంలో ఓట్ చోరితో రాజ్యాంగం ఖూనీ అయ్యేది వైఎస్సార్‌సీపీకి కనిపించదు. మోదీ గారు ప్రజాస్వామ్యం అపహాస్యం చేస్తుంటే విమర్శించడానికి వైఎస్సార్‌సీపీకి నోరు పెకలదు. మణిపూర్, గోద్రా అల్లర్లలో ఆర్ఎస్ఎస్  చేస్తున్న రక్తపాతం మీద మౌనం వహిస్తారు. మోదీ అక్రమాలు బయటపెట్టే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గురించి మాత్రం ఉవ్వెత్తున లేస్తారు. మోదీకి ఆపద వచ్చిందని అండగా నిలబడతారు. ఈ దేశ ప్రతిపక్షాలన్నీ కలిసి రాజకీయాలతో సంబంధం లేని ఒక తెలుగు బిడ్డ, న్యాయ నిపుణుడిని నిలబెడితే, బీజేపీ నిలబెట్టిన ఆర్ఎస్ఎస్ వాదికి మద్దతు ఇస్తారా ? ఇది తెలుగు ప్రజలకు చేసిన ద్రోహం కాకపోతే మరేంటి ? దీనిపై రాష్ట్ర ప్రజలకు వైఎస్సార్‌సీపీ సమాధానం చెప్పాలి' అంటూ ప్రశ్నించారు.

వైఎస్సార్‌సీపీ పార్టీ రాజ్యాంగ పదవుల విషయంలో ఒక విధానాన్ని అనుసరిస్తోందన్నారు బొత్స సత్యనారాయణ. ఆ పదవులకు నెంబర్ గేమ్ ఉండకూడదని భావిస్తున్నామని.. పార్టీ ఆవిర్భావం నుంచి ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గతంలో ప్రణబ్ ముఖర్జీ రాష్ట్రపతిగా ఉన్నప్పుడు జగన్ మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి మద్దతు ఇస్తామన్నారు. ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి కూడా దక్షిణాదికి చెందినవారేనని.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభ్యర్థనను పరిగణలోకి తీసుకోలేమన్నారు బొత్స సత్యనారాయణ.

# చంద్రబాబు సూపర్ సిక్స్.. సూపర్ హిట్? పచ్చి అబద్ధాలే!

ఏపీ ,22 ఆగస్టు (క్రాంతి న్యూస్):కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని గాలికి వదిలేసిందని వైసీపీ నేత, మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు సెట్టింగులు వేయించుకుని మాటలు చెప్పటం తప్ప రైతులకు చేసిందేమీ లేదన్నారు. రాష్ట్రంలో అసలు వ్యవసాయ శాఖ పని చేస్తుందా?.. ఒక్క పంటకు కూడా గిట్టుబాటు ధరలు లేవు.. అతివృష్టి, అనావృష్టితో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.. పంటలు దెబ్బతిన్న చోట్ల కనీసం సమీక్షలు కూడా నిర్వహించటం లేదు.. అన్నదాతల గురించి ఆలోచించని దుర్మార్గమైన ప్రభుత్వం అని పేరు తెచ్చుకున్నారు.. చంద్రబాబు ప్రభుత్వంలో దోచుకోవడానికి మాత్రమే కూటమి నేతలు ఉన్నారు.. యూరియా పక్కదారి పడుతుందని వాళ్ల పత్రికల్లోనే వార్తలు రాశారని కాకాణి గుర్తు చేశారు.ఇక, బూస్టర్ డోస్ యూరియా రైతులకు అందకపోతే పంటలు కూడా పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉందని మాజీ మంత్రి కాకాణి అన్నారు. బ్లాక్ మార్కెట్ లో బస్తాకు 200 రూపాయలకు పైగా వసూలు చేస్తున్నారు.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్బీకే లా ద్వారా రైతులను అండగా ఉన్నాం.. రైతులు యూరియా విషయంలో ఏమీ చేయలేక వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తుంది.. యూరియా మొత్తం ముడుపులు తీసుకుని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టి రైతులను ముంచారని ఆరోపించారు.



ఇవాళ రైతులు యూరియా దొరక్క ఎండనక, వాననకా యూరియా కోసం పడిగాపులు కాయాల్సి వస్తుంది.. ఎరువుల సమృద్ధిగా ఉన్నాయని ఒకసారి చెప్తారు.. మరోసారి కొరత ఉందని ఒప్పుకుంటారు.. మీరు అసలు ఎరువులు ఏ హోల్ సేలర్ ఇచ్చారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల్ని వ్యాపారులు దోచుకుంటుంటే మీరు తీసుకున్న చర్యలు ఏవి? అని గోవర్ధన్ రెడ్డి ప్రశ్నించారు.అయితే, చంద్రబాబుకు పక్కవాళ్ళ పథకాలు కాపీ కొట్టటం తప్ప కొత్త పథకాలు ఇవ్వటం తెలియదని కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ పచ్చి అబద్ధాలు చెబుతున్న చంద్రబాబు.. గత ప్రభుత్వ హయాంలో రైతుల కోసం ప్రణాళికాబద్ధంగా పని చేసిన జగన్.. లాభనష్టాలు బేరీజు వేసుకోకుండా రైతుల కోసం ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశాం.. రైతులకు అనేక అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మాపై తప్పుడు ప్రచారం చేశారని పేర్కొన్నారు. రైతు వేషం వేసి ఒక సెట్టింగ్ క్రియేట్ చేసి మాట్లాడటం.. నాలుగు అబద్ధాలు చెప్పి రావటం తప్ప, ఇంకా ఏం చేయడం లేదన్నారు. తన లాభం తప్ప రైతులను చంద్రబాబు పట్టించుకోడు అని వైసీపీ నేత కాకాణి విమర్శించారు.

## నిందితులకు కోర్టు నందు శిక్ష పడడం సమర్థంగా పనిచేసిన పిపి పోలీస్ అధికారులను సన్మానించి అభినందించిన ఎస్పీ కిరణ్ కారే




భూపాలపలి,22 ఆగస్టు (క్రాంతి న్యూస్): మహాముత్తారం మండలానికి చెందిన ఇద్దరు నిందితులకు. గురువారం హత్య కేసులో యావజ్జీవ కారాగార శిక్ష పడటంతో పాటు, కీలకమైన కేసుల్లో నిందితులకు శిక్ష పడేలా పనిచేస్తున్న పిపి ఎదులాపురం శ్రీనివాస్, కాటారం డిఎస్పి సూర్యనారాయణ, సిఐ నాగార్జునరావు, మహా ముత్తారం ఎస్సై మహేంద్ర కుమార్, కోర్టు లైజెనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ వెంకన్న, కోర్టు డ్యూటీ ఆఫీసర్ కానిస్టేబుల్ రమేష్ ను శు క్రవారం. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ మెమంటోలు అందజేసి, ఘనంగా సన్మానించి అభినందించారు. మహా ముత్తారం మండల పరిధిలో మార్చి నెలలో మహబూబ్ పల్లి కి చెందిన అర్నేని నరేష్, అనే వ్యక్తి మహిళను అత్యాచార చేసిన కేసులో 10 సంవత్సరాల 6 నెలల జైలు శిక్ష , మరియు ఇదే నెలలో కనకనూరు గ్రామానికి చెందిన అట్టెం మల్లయ్య, అను వ్యక్తి మండలానికి చెందిన ఒక మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసులో 20 సంవత్సరాల జైలు శిక్ష, మరియు 25వేల రూపాయల జరిమానా, అలాగే ఏప్రిల్ నెలలో మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసులో నిందితుడైన గౌరవేణి అర్జున్ అను వ్యక్తికి 20 సంవత్సరాల జైలు శిక్ష, 15 వేల రూపాయల జరిమానా విధించడం అయినది. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ జిల్లాలో ఎవరు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని, తప్పు చేస్తే చట్ట పరంగా శిక్ష నుంచి తప్పించుకోలేరని అన్నారు. క్షణికావేశంలో గాని మద్యం మత్తులో గాని నేరాలకు పాల్పడి, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. ఆలాగే పోలీసు అధికారులు భవిష్యత్తులో కేసుల నుంచి నిందితులు తప్పించుకోకుండా, సమర్థవంతంగా పనిచేయాలని అన్నారు.

## మంత్రి తుమ్మల ను కలిసిన బందెల రాజభద్రయ్య



హసన్ పర్తి,22 ఆగస్టు (క్రాంతి న్యూస్): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య హైదరాబాద్ లోని సచివాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకు పూల బోకే అందించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవి ఇప్పించుటకు సహకరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన రాజభద్రయ్య కు తప్పకుండా తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య, ములుగు జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సూరపనేని నాగేశ్వరరావు, బొడ్డు ప్రసాద్,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## మహా ముత్తారం మండలంలోని నరసింగాపూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శ



మహాముత్తారం,22 ఆగస్టు (క్రాంతి న్యూస్):యశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నర్సింగాపూర్ గ్రామం లోని ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన హాట్కార్ తీత్రి బాయి, పర్ష దుర్గమ్మ,పెరుమాండ్ల సమ్మయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఆర్థిక సహాయం అందచేసిన మహాముత్తారం మండలం యువనాయకులు లక్కీరెడ్డి ప్రశాంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మండల రాజిరెడ్డి ,మాజీ ఎంపీపీ మెంద వెంకటస్వామి ,పార్టీ కన్వీనర్ మార్క రామ్ గౌడ్ ,మండల ఆదికార ప్రతినిధి బోడ బాలాజి ,మండల యువ నాయకులు పంగ సంపత్ నర్సింగాపూర్ యూత్ అధ్యక్షులు ఉమ్మల్ల రత్నాకర్ ,మాజీ హనుమాన్ దేవాలయ చెర్మన్ గంట దేవేందర్ రెడ్డి , తైనేని సారయ్య , ఎండి ఫెరోజ్ ,రాగం బాపు ,గోపిరెడ్డి బాపు జక్కుల చెంద్రు మంచినీళ్ల సన్నీ పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయండి: గ్రామ ప్రజలు



మహా ముత్తారం,22 ఆగస్టు (క్రాంతి న్యూస్):మహా ముత్తారం మండలంలోని ప్రేమ్ నగర్ గ్రామపంచాయతీలో మరుగుదొడ్లు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు గత నాలుగు సంవత్సరాల క్రితం మరుగుదొడ్లు కట్టిస్తామని చెప్పి మరుగుదొడ్ల నిర్మాణాలు సగానికి ఆపేశారు గ్రామంలో మరుగుదొడ్లు లేక బాత్రూం వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రేమ్ నగర్ గ్రామపంచాయతీలో సగానికి ఆపేసిన మరుగుదొడ్లు పూర్తి నిర్మాణాలు చేయాలని అదే విధంగా లేని వారికి కొత్త మరుగుదొడ్లు మంజూరు చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు

## ఎర్రగుట్ట సమీపంలో శ్రీ సాయి జూనియర్ కళాశాల లో క్యాన్సర్ పెసంట్స్ కి మేఘన తన వెంటుకలు స్వచ్ఛంద సంస్థ అందజేశారు



హాసన్ పర్తి,22 ఆగస్టు (క్రాంతి న్యూస్): ఈరోజు శ్రీ సాయి జూనియర్ కళాశాల బి ఐ పి సి విద్యార్థిని కౌటం మేఘన - నరేష్ క్యాన్సర్ పేషెంట్స్ కొరకు తన యొక్క తల వెంట్రుకలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జనగాం శివకుమార్ కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని మేఘన మాట్లాడుతూ టీవీలో వచ్చిన ఒక కార్యక్రమాన్ని చూసి రేడియేషన్ ద్వారా వెంట్రుకలు కోల్పోతున్న మహిళలకు స్వచ్ఛంద సంస్థలు విగ్గులు తయారుచేసి ఇస్తున్నారని దీనికి చాలామంది సెలబ్రిటీస్ కూడా వారి యొక్క వెంట్రుకలు ఇవ్వడం జరుగుతుందని తెలుసుకొని ఈరోజు హైదరాబాదులోని స్వచ్ఛంద సంస్థకు తన వెంట్రుకలు అందజేయాలని ఇవి క్యాన్సర్ పేషెంట్ కు ఉపయోగపడాలని తెలియజేస్తూ తన వెంట్రుకలను కళాశాల ప్రిన్సిపాల్ గారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చిన్న వయసు అయిన పెద్ద మనసుతో మేఘన చేసిన పని మహిళలకు ఆదర్శంగా ఉంటుందని తెలియజేస్తూ మేఘనను శాలువాతో సత్కరించారు. మేఘన తల వెంట్రుకలను కొరియర్ ద్వారా హైదరాబాద్ హెయిర్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థకు పంపించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కేదాసి శ్రీ వెంకటేశ్వర కుమార్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, అనుమాండ్ల విద్యాసాగర్ విద్యార్థినీలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



ములుగు జిల్లా ,22 ఆగస్టు (క్రాంతి న్యూస్):ములుగు మండల కేంద్రంలో దాదాపు 45 మంది లబ్ధిదారులకు 30 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ములుగు జిల్లా,మండల పార్టీ నాయకులు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ కారణాల వల్ల ప్రవేట్ హాస్పిటల్ లో చికిత్స పొంది ఆర్థికంగా నష్టపోయిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కొంత ఆర్థికంగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ,కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ ,మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా , ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుక్కల నాగరాజు, కిసాన్ కాంగ్రెస్ మా దళ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి ,బండారుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు నెల్లుట్ల రాజన్న,జంగాలపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు జగన్ ,బండారుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కెక్కెర్ల అశోక్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ దొంగరి మహేందర్,యూత్ నాయకులు గూడెపు రాకేష్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## కార్పొరేషన్ ఇన్చార్జి కమిషనర్ అరుణశ్రీ ని డివిజన్ ప్రజల పక్షాన శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపెల్లి మల్లేష్



రామగుండం,22 ఆగస్టు (క్రాంతి న్యూస్): రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ పీకే రామయ్య కాలనీలో గత పది సంవత్సరాల నుండి ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేక రోడ్లు డ్రైనేజీ లేక పీకే రామయ్య కాలనీ మరియు ఇందిరమ్మ కాలనీ ప్రజలు పడుతున్న ఇబ్బందినీ తెలుసుకున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఒకటో డివిజన్లో రోడ్లు డ్రైనేజీలు వీధిలైట్లు మరియు ఐమాక్స్ లైట్లు వెంటనే ఏర్పాటు చేయాలని మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జి కమిషనర్ అరుణ శ్రీ కి ఆదేశాలు ఇవ్వడంతో ఇందిరమ్మ కాలనీలో నూతన విద్యుత్ స్తంభాలు వీధిలైట్లు రోడ్లు,పికె రామయ్య కాలని లో రోడ్లు మరియు ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడంలో ఎంతగానో కృషి చేసిన రామగుండం కార్పొరేషన్ ఇంచార్జి కమిషనర్ అరుణశ్రీ ని డివిజన్ ప్రజలందరి తరఫున కాంగ్రెస్ పార్టీ ఒకటో డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ మున్సిపల్ కార్యాలయంలో శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఒకటవ డివిజన్ సోషల్ మీడియా ఇన్చార్జి గుర్రాల మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు

## కొండాయిలో వైద్య శిబిరం.

ములుగు జిల్లా ,22 ఆగస్టు (క్రాంతి న్యూస్): గ్రామ వైద్య అధికారి డా. హెచ్.ప్రణీత్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం కొండాయి లో ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ఇందులో భాగంగా హెల్త్ క్యాంపు ,ఇంటి ఇంటికి తిరిగి ఫీవర్ సర్వే చేయడం జరిగింది. 32 మందికి మందులు ఇవ్వడం జరిగింది, ఇందులో భాగంగా ఐదుగురికి మలేరియా పరీక్షలు చేయగా ఈ పరీక్షలో నెగెటివ్ రిపోర్ట్ వచ్చింది, అలాగే గర్భిణీలను పరీక్షించి వారికి కూడా తగిన మందులు పంపిణీ చేయడం జరిగింది, ప్రజలకు దోమ తెరలు,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని అలాగే వేడి చేసిన నీరు కాచి త్రాగమని సుచనలు ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ రావు, ఎఎన్ఎమ్ సమ్మక్క, ఆశలు లక్ష్మి, జ్యోతి పాల్గొన్నారు.




## కళాశాలకు నూతన తరగతి గదులు కేటాయించాలి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద. నాగక్రిష్ణ



భద్రాద్రి కొత్తగూడెం,22 ఆగస్టు (క్రాంతి న్యూస్): భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద.నాగక్రిష్ణ మాట్లాడుతూ కళాశాలకు అదనపు తరగతి గదులు నిర్మించాలని అన్నారు. వొకేషనల్ తరగతి గదులు , ఆర్ట్స్ విభాగం తరగతి గదులు శిధిలావస్థకు చేరుకున్నాయని వర్షం వస్తే గోడలకు నీరు చేరి ప్రమాదకరంగా ఉంటాయని ఇదే విధంగా కొనసాగితే గోడలు పూర్తిగా దెబ్బతిని విద్యార్థులు విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదం ఉంటుందని వారు మండిపడ్డారు. శిధిలావస్థకు చేరిన తరగతి గదుల స్థానంలో నూతన తరగతి గదులు కేటాయించాలని అన్నారు. అలాగే కళాశాలలో చదువుకునే బాలురు రామవరం , లక్ష్మీదేవిపల్లిలో గల హాస్టల్స్ లో ఉంటున్నారు. అంత దూరం నుండి విద్యార్థులు కాలినడకన కళాశాలకు రావాల్సి వస్తోంది. కళాశాలకు దగ్గరలో బాయ్స్ హాస్టల్ ను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. సైన్సు విద్యార్థులకు సరైన ల్యాబ్ సౌకర్యం లేక విద్యార్థులు ప్రయోగాత్మకంగా కొత్త విషయాలను నేర్చుకోలేక ఇబ్బందులు పడుతున్న దుస్థితి నెలకొన్నది. ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులకు భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో 12 మందితో ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది కళాశాల అధ్యక్షకార్యదర్శులుగా హర్షవర్ధన్ , సతీష్ లను , గర్ల్స్ కన్వీనర్ గా శ్యామలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రిశ్వంత్ , మౌలాలి , విఘ్నేష్, సతీష్ , తదితరులు పాల్గొన్నారు.

## 22 డివిజన్లో ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహము యొక్క దర్వాజ ప్రతిష్టించిన స్థానిక కార్పొరేటర్ బస్వరాజ్ కుమార్ స్వామి



వరంగల్ ,22 ఆగస్టు (క్రాంతి న్యూస్): వరంగల్ తూర్పులో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా వరంగల్ తూర్పు శాసనసభ్యురాలు, అటవీ పర్యావరణ, దేవాదాయ ధర్మదాయా శాఖమంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ మురళీధర్ రావు అదేశాల మేరకు 22వ డివిజన్ పోచం మైదాన్ భారతి డిగ్రీ కాలేజ్ దగ్గర లబ్ధిదారులు జన్ను సుజాత - యాకోబు నూతన గృహము యొక్క దర్వాజ ప్రతిష్ట కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ " బస్వరాజ్ కుమారస్వామి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేల్పుగొండ కొమురయ్య సునీత దంపతులు మరియు ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ జన్ను చిన్న సుధాకర్, బండి రమేష్ డివిజన్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు జన్ను ప్రభాకర్, జన్ను యోసఫ్ రాజ్, , జన్ను అబ్రహం,జన్ను ప్రమోద్, జన్ను ఆనంద్ కుమార్, జన్ను నరేష్. ,జన్ను ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు..

# అబ్బాయిలు.. టైట్‌గా ఉండే దుస్తులు ధరిస్తున్నారా? ఇక వీర్యకణాల సమస్యలు మీవెంటనే!



హెల్త్ న్యూస్ ,22 ఆగస్టు (క్రాంతి న్యూస్):ప్రస్తుత రోజుల్లో ఫ్యాషన్ ట్రెండ్‌గా టైట్ జీన్స్, టైట్ అండర్ గార్మెంట్స్ ధరించడం యువకుల్లో ఎక్కువవుతోంది. స్టైలిష్‌గా కనిపించాలనే ఉద్దేశ్యంతో చాలామంది వీటిని ఎక్కువగా వాడుతున్నారు. కానీ ఇవి శరీరానికి, ముఖ్యంగా సంతానశక్తికి హాని కలిగిస్తాయని మీకు తెలుసా?


టైట్ దుస్తులు ఎందుకు ప్రమాదకరం?

మెడికల్ రీసెర్చ్ ప్రకారం, టైట్ అండర్‌గార్మెంట్స్ లేదా జీన్స్ ధరించడం వల్ల టెస్టికల్స్ (అండకోశాలు) చుట్టూ ఉష్ణోగ్రత పెరుగుతుంది. సాధారణంగా స్పెర్మ్ (వీర్యకణాల) ఉత్పత్తి సజావుగా జరగడానికి అండకోశాలు శరీర ఉష్ణోగ్రత కంటే కొద్దిగా తక్కువ ఉష్ణోగ్రతలో ఉండాలి. ఈ టెస్టికల్స్ శరీరానికి బయట ఉండటానికి ఇదే కారణం. కానీ టైట్ దుస్తులు ధరించడం వల్ల అవి శరీరానికి దగ్గరగా చేరి వేడిని బయటకు పంపలేవు. దీంతో స్పెర్మ్ ఉత్పత్తి మందగిస్తుంది.

తాజాగా నిర్వహించిన ఓ అధ్యయనం ప్రకారం.. లూజ్ లేదా రెగ్యూలర్ ఫిట్ అండర్‌వేర్ వాడే పురుషుల స్పెర్మ్ కౌంట్, టైట్ అండర్‌వేర్ ధరించే వారితో పోలిస్తే ఎక్కువగా ఉంది. అలాగే హార్వర్డ్ యూనివర్సిటీ రీసెర్చ్ ప్రకారం టైట్ అండర్‌గార్మెంట్స్ వాడే వారి స్పెర్మ్ కౌంట్ 25% తగ్గినట్లు గుర్తించారు నిపుణులు. ఇకపోతే వీటితోపాటు స్పెర్మ్ కౌంట్ తగ్గడానికి ఇతర కారణాలు కూడా ఉన్నాయి. ల్యాప్‌టాప్‌ను ఎక్కువసేపు మోకాలిపై పెట్టుకుని పనిచేయడం లేదా ఏదైనా ఎలక్ట్రానిక్ డివైజ్‌ల నుంచి వచ్చే వేడి ప్రభావం వల్ల కూడా ప్రభావం పడుతుంది. ఇంకా మొబైల్‌ను తరచుగా ప్యాంట్ జేబులో పెట్టుకోవడం, అధిక మద్యం, ధూమపానం వంటి అలవాట్లు కూడా టెస్టోస్టెరోన్ స్థాయిలను తగ్గించి ఫర్టిలిటీని దెబ్బతీస్తాయి.

మరి ఫర్టిలిటీ కాపాడుకునే మార్గాలు చూసినట్లయితే.. మొబైల్‌ను ప్యాంట్ జేబులో పెట్టకండి. అలాగే ముఖ్యముగా శరీర శుభ్రత పాటించండి. కుదిరితే వ్యాయామాన్ని అలవాటు చేసుకోండి. ముఖ్యముగా మద్యం, పొగ త్రాగడం మానేయండి. ఇంకా శ్వాస తీసుకునే కాటన్ ఫ్యాబ్రిక్ తో చేసిన లూజ్ అండర్‌గార్మెంట్స్ వాడండి. గుడ్లు, వాల్‌నట్స్, బెర్రీలు, తాజా పండ్లు, కూరగాయలు వంటి సంతులిత ఆహారం తీసుకోండి. ఇక చివరగా రాత్రి నిద్రపోయే సమయంలో టైట్ దుస్తులు విడిచి లూజ్, సౌకర్యవంతమైన బట్టలు ధరించాలి. మొత్తం మీద టైట్ దుస్తులు స్టైల్ కోసం వాడినా, అవి ఫర్టిలిటీపై ప్రతికూల ప్రభావం చూపుతాయని శాస్త్రీయ ఆధారాలు చెబుతున్నాయి. కాబట్టి అబ్బాయిలు జాగ్రత్త వహించడం చాలా అవసరం.

# పేరెంట్స్ అలర్ట్.. వర్షాకాలంలో పిల్లలకు న్యుమోనియా ఎఫెక్ట్..



హెల్త్ న్యూస్ ,22 ఆగస్టు (క్రాంతి న్యూస్): వర్షాకాలం వచ్చిందంటే జలుబు, దగ్గు, జ్వరాలు, శ్వాస సంబంధిత సమస్యలు ఎక్కువ అవుతాయి. ముఖ్యంగా చిన్నారుల్లో న్యుమోనియా కేసులు ఈ కాలంలో అధికంగా కనిపిస్తాయి. న్యుమోనియా ఒక తీవ్రమైన ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్. దీనిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకు ముప్పు కలగవచ్చు. కాబట్టి తల్లిదండ్రులు ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం.

వర్షాకాలంలో న్యుమోనియా ఎక్కువగా ఎందుకు వస్తుంది?

వర్షాకాలంలో గాలిలో తేమ ఎక్కువగా ఉంటుంది. దీని వలన బాక్టీరియా, వైరస్‌లు వేగంగా వ్యాప్తి చెందుతాయి. అలాగే చల్లని వాతావరణం కారణంగా పిల్లల రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. ఇంకా తడిసి వర్షంలో ఆడుకోవడం, తడి బట్టలతో ఉండటం వల్ల శరీరం చల్లబడుతుంది. దీంతో ఇన్ఫెక్షన్లు త్వరగా పట్టేస్తాయి. అలాగే ఇంట్లో గదులు మూసివేసి ఉండటం, గాలి సరిగా ఆడకపోవడం వల్ల వైరస్‌లు ఒకరినుంచి మరొకరికి సులభంగా పాకుతాయి. ఎక్కువ రోజులు తగ్గని జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, లేదా వేగంగా శ్వాస తీసుకోవడం ఇంకా దగ్గు, కఫం, ఆహారం తినకపోవడం, బలహీనత, పెదవులు, గోర్లు నీలిరంగులోకి మారడం (తీవ్ర స్థితి) వంటివి న్యుమోనియా లక్షణాలు పిల్లల్లో కనిపిస్తాయి.

నివారణ ఎలా?

పిల్లలను వర్షంలో తడవకుండా చూసుకోవాలి. తడిసిన వెంటనే పొడి బట్టలు వేసి వేడి పాలు లేదా సూప్ ఇవ్వాలి. ఇంకా ఇమ్యూనిటీ పెంచే ఆహారం బాగా ఇవ్వాలి. ముఖ్యంగా పాలు, గుడ్లు, పండ్లు, కూరగాయలు, పప్పులు ఇవ్వడం ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి. ఇంకా కుదిరితే ముందు జాగ్రత్తగా వాక్సినేషన్ చాలా ముఖ్యం. న్యుమోనియా వ్యాక్సిన్, ఫ్లూ షాట్లు డాక్టర్ సలహా మేరకు వేయించాలి. అలాగే ఇంట్లో గాలి సరిగా ఆడేలా చూడాలి. పిల్లలు ఉండే గదుల్లో తేమ ఎక్కువ కాకుండా జాగ్రత్త పడాలి.

ఇంకా దగ్గు, జలుబు ఉన్నవారి దగ్గర పిల్లలను దూరంగా ఉంచండి. పిల్లల్లో శ్వాస ఇబ్బందులు గమనించిన వెంటనే డాక్టర్‌ని సంప్రదించాలి. వర్షాకాలం మంచిదే.. కానీ, చిన్నారుల ఆరోగ్యానికి సవాలుగా మారుతుంది. కాబట్టి తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉంటూ, ముందు జాగ్రత్తలు తీసుకుంటే పిల్లలను న్యుమోనియా వంటి ప్రమాదకర ఇన్ఫెక్షన్ల నుండి రక్షించుకోవచ్చు.

# పసుపు, అల్లం రెండింటినీ కలిపి రోజూ తినండి.. అనేక లాభాలను పొందవచ్చు..!



హెల్త్ న్యూస్ ,22 ఆగస్టు (క్రాంతి న్యూస్): పసుపు, అల్లం ఒకే జాతికి చెందినవి. వీటి కొమ్ములు (వేర్లు) ఒకే రకంగా ఉంటాయి. ఇవి *Zingiberaceae* అనే జాతికి చెందిన వేరు మొక్కలు. ఇవి రెండూ దాదాపుగా ఒకే రకమైన ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. వీటిని మనం వంటల్లో రోజూ వాడుతూనే ఉంటాం. అయితే ఈ రెండింటి కాంబినేషన్ ఎంతో శక్తివంతమైందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. పసుపు, అల్లాన్ని కలిపి రోజూ తీసుకుంటే అనేక లాభాలు ఉంటాయని అంటున్నారు. ఈ మిశ్రమాన్ని తీసుకుంటే పలు అనారోగ్య సమస్యలను నయం చేసుకోవచ్చు. ఇందులో జింజరాల్‌తోపాటు కర్క్యుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇవి మనకు కలిగే వ్యాధులను నయం చేయడంలో ఎంతో సహాయం చేస్తాయి. అందువల్ల ఈ రెండింటి మిశ్రమాన్ని రోజూ తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

నొప్పులు, వాపులకు..

పసుపు, అల్లం మిశ్రమాన్ని తీసుకోవడం వల్ల వాటిల్లో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఆర్థరైటిస్ సమస్యను తగ్గిస్తాయి. కీళ్ల నొప్పులు, వాపులు, మోకాళ్ల నొప్పులు ఉన్నవారు ఈ మిశ్రమాన్ని రోజూ తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. దీని వల్ల నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు సైతం తగ్గిపోతాయి. దీంతో డయాబెటిస్, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ మిశ్రమంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి కణాలను రక్షిస్తాయి. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. దీని వల్ల క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

సీజనల్ వ్యాధులకు..

ఈ మిశ్రమంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి కనుక దీన్ని తింటే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. ఈ మిశ్రమంలో సహజసిద్ధమైన యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. జ్వరం నుంచి కూడా త్వరగా కోలుకుంటారు. కనుక ఈ సీజన్‌లో ఈ మిశ్రమాన్ని మరిచిపోకుండా రోజూ తినాలి. దీన్ని తింటే జీర్ణ వ్యవస్థ సైతం ఆరోగ్యంగా ఉంటుంది. వికారం, కడుపు ఉబ్బరం, అజీర్తి వంటి సమస్యల నుంచి బయట పడవచ్చు. పైత్య రసం సరిగ్గా ఉత్పత్తి అవుతుంది. ఇది మనం తిన్న ఆహారాన్ని సరిగ్గా జీర్ణం అయ్యేలా చేస్తుంది. దీంతో ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీని వల్ల పోషకాహార లోపం తలెత్తకుండా చూసుకోవచ్చు.

గుండె ఆరోగ్యానికి..

పసుపు, అల్లం మిశ్రమాన్ని తింటుంటే హృదయ సంబంధిత వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. దీన్ని తింటే బీపీ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోకుండా ఉంటుంది. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం పసుపు, అల్లం మిశ్రమంలో న్యూరో ప్రొటెక్టివ్ గుణాలు ఉంటాయి. అంటే ఈ మిశ్రమాన్ని తింటే మెదడు సైతం ఆరోగ్యంగా ఉంటుందన్నమాట. మెదడులో ఉండే వాపులు తగ్గిపోతాయి. వయస్సు మీద పడడం వల్ల వచ్చే మతిమరుపు సమస్య రాకుండా అడ్డుకోవచ్చు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. మెదడు యాక్టివ్‌గా మారి చురుగ్గా పనిచేస్తుంది. బద్ధకం పోతుంది. రోజూ చిన్న అల్లం ముక్కను కాస్త దంచి అందులో కొద్దిగా పసుపు కలిపి తినవచ్చు. లేదా నీటిలో ఈ రెండింటినీ వేసి మరిగించి ఆ నీళ్లను కూడా తాగవచ్చు. ఇలా పసుపు, అల్లం మిశ్రమం మనకు అనేక రకాల ప్రయోజనాలను అందిస్తుంది.

# క్రీడలు



## వన్డే జట్టు కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యర్..! బీసీసీఐ కార్యదర్శి రియాక్షన్ ఇదే..!



స్పోర్ట్స్ న్యూస్ ,22 ఆగస్టు (క్రాంతి న్యూస్): స్టార్ బ్యాట్స్‌మెన్ శ్రేయాస్ అయ్యర్‌కు టీమిండియా వన్డే కెప్టెన్ బాధ్యతలను బీసీసీఐ అప్పగించనుందని వార్తలు వచ్చాయి. రోహిత్ శర్మ వారసుడిగా అయ్యర్ వన్డే సారథ్య బాధ్యతలు స్వీకరిస్తాడని జోరుగా ప్రచారం జరిగింది. అయితే, ఈ ఊహాగానాలన్నింటికి బీసీసీఐ చెక్ పెట్టింది. వన్డే కెప్టెన్‌గా అయ్యర్‌ను నియమించే విషయంలో ఎలాంటి చర్చలు జరుగలేదని బోర్డు స్పష్టం చేసింది. 2027 వన్డే ప్రపంచకప్ నేపథ్యంలో టీమిండియాను సిద్ధం చేయాలని.. ఈ క్రమంలోనే కొత్త కెప్టెన్‌ను తీసుకువచ్చే ఆలోచనలో ఉందని.. కెప్టెన్ రేసులో శ్రేయాస్ అయ్యర్ ముందంజలో ఉన్నాడని పలు నివేదికలో పేర్కొన్నాయి. వాస్తవానికి ఆసియా కప్‌కు ఎంపిక చేసిన జట్టుల్లోనే అయ్యర్‌కు ఓటు దక్కలేదు కానీ.. వన్డే కెప్టెన్ బాధ్యతలు ఇవ్వనున్నట్లుగా తెగ ప్రచారం జరిగింది. ఈ వార్తలపై బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు. ప్రస్తుతం బోర్డు వద్ద అలాంటి ప్రణాళిక ఏదీ లేదన్నారు. అయ్యర్ కెప్టెన్సీపై మీడియాలో వస్తున్న ఊహాగానాలు కేవలం పుకారేనేనని.. ఇందులో ఎలాంటి నిజం లేదన్నారు.

వాస్తవానికి ఆసియా కప్‌కు ఎంపిక చేసిన జట్టులో అయ్యర్‌కు చోటు కల్పించకపోవడంపై పెద్ద ఎత్తున చర్చ సాగింది. బీసీసీఐ నిర్ణయంపై మాజీ ఆటగాళ్లతో పాటు క్రికెట్ నిపుణులు తప్పుపట్టారు. స్థిరంగా ఆడుతూ వస్తున్న ఆటగాడిని ఎందుకు కీలకమైన టోర్నీకి ఎంపిక చేయలేదని ప్రశ్నించారు. సోషల్ మీడియాలో సైతం అభిమానులు తమ అసంతృప్తిని వెళ్లగక్కారు. కనీసం రిజర్వ్ ఆటగాళ్ల జాబితాలోనే అయ్యర్ పేరును చేర్చకపోవడంపై ధ్వజమెత్తారు. అయితే, బెంచ్‌పై కూర్చోబెట్టాల్సి వస్తే.. అతని ఆత్మవిశ్వాసంపూ ప్రతికూల ప్రభావం చూపుతుందని బీసీసీఐ భావించిందని సమాచారం.

జట్టును ప్రకటించిన సమయంలో చీఫ్ సెలెక్టర్ అజీత్ అగార్కర్ అయ్యర్‌కు చోటు కల్పించకపోవడంపై మాట్లాడారు. ఈ విషయంలో అయ్యర్‌ది ఏం తప్పులేదని.. తమది కూడా ఎలాంటి తప్పులేదరన్నారు. జట్టులో కేవలం 15 మంది ఆటగాళ్లను మాత్రమే ఎంపిక చేయగలమని.. ప్రస్తుతం అవకాశాల కోసం నిరీక్షించాల్సిందేనని స్పష్టం చేశాడు. వాస్తవానికి అయ్యర్ చాంపియన్స్ ట్రోఫీలో అద్భుతంగా రాణించాడు. ఐదు మ్యాచుల్లో 243 పరుగులు చేశాడు. అలాగే, ఐపీఎల్‌లోనూ పరుగుల వరద పారించాడు. 17 మ్యాచ్‌ల్లో 604 పరుగులు చేశాడు. 50.33 సగటు, 175.07 స్ట్రయిక్ రేట్‌తో పరుగులు చేశాడు. ఇందులో ఆరు హాఫ్ సెంచరీలు ఉండగా.. టాప్ స్కోర్ 97 నాటౌట్. టీ20 ప్రపంచకప్ గెలిచినప్పటి నుంచి అయ్యర్ మంచి ఫామ్‌లో ఉన్నాడు. గత 26 టీ20 మ్యాచ్‌లలో 949 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, మరో ఏడు హాఫ్ సెంచరీలున్నాయి.

## ఆ ప్లేయర్లను ఎందుకు ఎంపిక చేయలేదు? : బీసీసీఐ ఆగ్రహం





స్పోర్ట్స్ న్యూస్ ,22 ఆగస్టు (క్రాంతి న్యూస్): 'ప్రతి ఒక్కరూ అంతర్జాతీయ మ్యాచ్‌లు లేనప్పుడు. దేశవాళీ క్రికెట్ ఆడాలి' ఇదీ ఆటగాళ్లకు బీసీసీఐ నుంచి వచ్చిన ఆదేశాలు. ప్లేయర్లు సిద్ధంగా ఉన్నా .. కొన్ని రాష్ట్రాల క్రికెట్ సంఘాలు మాత్రం వారిని జట్లలోకి ఎంపిక చేయకపోవడం బీసీసీఐకి ఆగ్రహం తెప్పించింది. ఓ ఇద్దరు స్టార్ ప్లేయర్లను పక్కన పెట్టడంపై అసంతృప్తిని వ్యక్తం చేస్తూ అన్ని సంఘాలకు బీసీసీఐ ఈ-మెయిల్ చేసింది. దులీప్ ట్రోఫీ ఓపెనింగ్ మ్యాచ్‌లో ప్రతి సెంట్రల్ కాంట్రాక్ట్ ప్లేయర్‌ను ఆడించాలని స్పష్టం చేసింది.

"దేశవాళీలోనే ప్రతిష్ఠాత్మకమైన టోర్నీ గొప్పదనాన్ని కాపాడాల్సిన అవసరం ఉంది. అందుకే, ఇప్పుడు అందుబాటులో ఉన్న ప్రతి జాతీయ క్రికెటర్‌ను ఆడించాలి. వారి జోనల్ టీమ్‌లో అవకాశం కల్పించాలి. దులీప్ ట్రోఫీకి అందుబాటులో ఉన్న సెంట్రల్ కాంట్రాక్ట్ ప్లేయర్లు ఆడితే టోర్నీకే వన్నె తెచ్చినట్లు అవుతుంది. బోర్డు కూడా దేశవాళీ క్రికెట్‌కే ప్రాధాన్యం ఇస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు" అని బీసీసీఐ క్రికెట్ ఆపరేషన్స్ జీఎం కురువిల్లా పేర్కొన్నారు.

కేఎల్, సిరాజ్‌కు ఎంపిక చేయని సౌత్ జోన్

దులీప్ ట్రోఫీ ఆగస్ట్ 28 నుంచి మొదలు కానుంది. ఇప్పటికే ఆయా జట్లు తమ స్క్వాడ్‌లను ప్రకటించాయి. గత నెల 27నే సౌత్ జోన్ టీమ్‌ను వెల్లడించింది. కానీ, అంతర్జాతీయ క్రికెటర్లు కేఎల్ రాహుల్, సిరాజ్, వాషింగ్టన్ సుందర్, ప్రసిద్ధ్ కృష్ణ, సాయి సుదర్శన్‌కు జట్టులో స్థానం ఇవ్వలేదు. అయితే, బీసీసీఐ నుంచి ఆదేశాలు వచ్చిన తర్వాత కూడా సౌత్ జోన్ స్క్వాడ్‌లో మార్పులు లేనట్లుంది. తిలక్ వర్మను కెప్టెన్‌గా చేసిన సౌత్ జోన్.. స్టార్ క్రికెటర్లను మాత్రం ఇంకా స్క్వాడ్‌లోకి తీసుకోలేదు. మరోవైపు గిల్, యశస్వి జైస్వాల్, కుల్‌దీప్ యాదవ్, షమీ, అర్షదీప్, శ్రేయస్ వంటి అగ్రశ్రేణి క్రికెటర్లు మాత్రం టోర్నీలో ఆడేందుకు సిద్ధం కావడం గమనార్హం. సౌత్ జోన్ ప్రత్యేకంగా అలాంటి నిర్ణయం తీసుకుందా? లేక ఆటగాళ్లే విశ్రాంతి కోరారా? అనేది తెలియాల్సి ఉంది.

## 48 బంతుల్లో 108 రన్స్.. రింకూ సింగ్ స్టన్నింగ్ షో..



స్పోర్ట్స్ న్యూస్ ,22 ఆగస్టు (క్రాంతి న్యూస్): బ్యాటర్ రింకూ సింగ్ దుమ్మురేపాడు. యూపీ టీ20 టోర్నీలో చెలరేగిపోయాడు. మీరట్ మావరిక్స్ జట్టు తరఫున ఆడుతున్న అతను.. సెంచరీతో రెచ్చిపోయాడు. గోరఖ్‌పూర్ లయన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను 48 బంతుల్లోనే 108 రన్స్ చేసి జట్టు విక్టరీలో కీలక పాత్ర పోషించాడు. ఆసియా కప్ వన్డే జట్టుకు ఎంపికైన రింకూ సింగ్.. ఎట్టకేలకు ఫామ్‌లోకి వచ్చేశాడు. 168 రన్స్ టార్గెట్‌తో బరిలోకి దిగిన మీరట్ మావరిక్స్ జట్టు ఓ దశలో 38 రన్స్‌కే నాలుగు వికెట్లు కోల్పోయింది. ఆ సమయంలో క్రీజ్‌లోకి వచ్చిన రింకూ సింగ్ తన పవర్ స్ట్రోక్‌తో ఆకట్టుకున్నాడు. రింకూ ఇన్నింగ్స్‌లో ఏడు ఫోర్లు, 8 సిక్సర్లు ఉన్నాయి. గత 12 మ్యాచుల్లో అతను 50 ప్లస్ స్కోరు చేయడం ఇది రెండోసారి. వాస్తవానికి ఈ ఏడాది పెద్దగా ఫామ్‌లో లేని రింకూ.. ఆసియా కప్‌కు ముందు ఫామ్‌లోకి రావడం విశేషం.

## ఆస్ట్రేలియా సిరీస్ ముందే బరిలోకి రోహిత్

స్పోర్ట్స్ న్యూస్ ,22 ఆగస్టు (క్రాంతి న్యూస్):'హిట్‌మ్యాన్' రోహిత్ శర్మ టీ20లు, టెస్టులకు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. ఇప్పుడు కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్నాడు. ఐపీఎల్ 2025 అనంతరం హిట్‌మ్యాన్ ఒక్క మ్యాచ్ ఆడలేదు. బంగ్లాదేశ్ వన్డే సిరీస్‌లో ఆడాల్సి ఉండగా.. సిరీస్ రద్దయింది. ఇక ఆస్ట్రేలియా వన్డే సిరీస్‌లో రోహిత్ బరిలోకి దిగనున్నాడు. అయితే అంతకుముందే హిట్‌మ్యాన్ మ్యాచ్ ఆడుతున్నట్లు తెలుస్తోంది. ఆస్ట్రేలియాతో సిరీస్ ముందు భారత్-ఎ తరఫున రోహిత్ బరిలోకి దిగే అవకాశముంది.




అక్టోబర్ 19న ఆస్ట్రేలియాతో సిరీస్ ఆరంభం కానుంది. ముందుగా వన్డే సిరీస్, ఆపై టీ20 సిరీస్ జరగనున్నాయి. ఆసీస్ పర్యటనకు ముందు భారత్-ఎ, ఆస్ట్రేలియా-ఎ జట్లు కాన్పూర్‌లో వన్డేలు ఆడనున్నాయి. సెప్టెంబరు 30, అక్టోబరు 3, అక్టోబరు 5న వన్డేలు జరగనున్నాయి. భారత్-ఎ తరఫున రోహిత్ శర్మ ఆడనున్నాడని తెలుస్తోంది. ఈ అనధికారిక వన్డే సిరీస్‌లో రోహిత్ ఆడవచ్చని రెవ్‌స్పోర్ట్జ్ తన నివేదికలో పేర్కొంది. దీనిపై బీసీసీఐ నుంచి ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. హిట్‌మ్యాన్ సర్‌ప్రైజ్ ఎంట్రీ దాదాపు ఖాయమే. భారత్-ఎ తరఫున ఆడితే మ్యాచ్ ప్రాక్టీస్ కూడా లభిస్తుంది.

రోహిత్ శర్మ చివరగా భారత్ తరఫున మార్చిలో ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఆడాడు. తర్వాత భారత్ తరఫున ఎలాంటి మ్యాచ్‌లు ఆడలేదు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 తర్వాత రోహిత్ ఎలాంటి క్రికెట్ ఆడలేదు. అయితే టీమిండియా వన్డే కెప్టెన్ రోహిత్ ఇప్పటికే ఆస్ట్రేలియా సిరీస్ కోసం ప్రాక్టీస్ ప్రారంభించాడు. 2027 వన్డే ప్రపంచకప్ వరకు హిట్‌మ్యాన్ ఆడుతాడని తెలుస్తోంది. ప్రపంచకప్ ఆడాలంటే ఇంకా రెండేళ్లు ఫామ్, ఫిట్‌నెస్ కాపాడుకోవాల్సి ఉంటుంది.

క్రాంతి
శనివారం 23 ఆగస్టు 2025
సినిమా న్యూస్
epaper.krtvnews.com

## తండ్రి పుట్టినరోజున కొడుకు రామ్‌చరణ్

# ఎమోషనల్ పోస్ట్!



మెగాస్టార్ చిరంజీవి నేడు తన 70వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఈ ప్రత్యేక రోజున కుటుంబ సభ్యులతో కలిసి ఆయన గోవాలో కేక్ కట్ చేయించారు. మెగాస్టార్ పుట్టిన రోజు సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సహా పలువురు ప్రముఖులు, సినీ తారలు, అభిమానులు చిరంజీవికి సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. కుటుంబంతో కలిసి జరుపుకున్న ఈ వేడుకలో చిరంజీవి తనయుడు రామ్‌చరణ్ ప్రత్యేకంగా అందరి దృష్టిని ఆకర్షించాడు. ఆ స్పెషల్ మూమెంట్ ను ఆయన సోషల్ మీడియా వేదికగా వీడియోను పంచుకున్నారు. ఆ వీడియోలో చిరంజీవి రామ్‌చరణ్‌కు మొదట కేక్ తినిపిస్తారు. వెంటనే రామ్‌చరణ్ తన తండ్రి పాదాలను తాకి ఆశీర్వాదం తీసుకుంటాడు. ఆ తర్వాత ఆయన కూడా తన తండ్రికి కేక్ తినిపిస్తాడు. ఈ తండ్రి-కొడుకుల మమకారం చూసి మెగా అభిమానులు తండ్రికొడుకలంటే ఇలా ఉండాలి అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఈ వీడియోతో పాటు రామ్‌చరణ్ ఒక భావోద్వేగపూర్వక సందేశం రాశాడు.. అందులో ఈ రోజు కేవలం మీ పుట్టినరోజు మాత్రమే కాదు నాన్నా, మీరు ఒక అద్భుతమైన వ్యక్తి అని పేర్కొన్నాడు. నా హీరో, నా మార్గదర్శకుడు, నా ప్రేరణ మీరు. నేను సాధించిన ప్రతి విజయం, నేను పాటించే ప్రతి విలువ అన్ని మీ వద్ద నుంచే నేర్చుకున్నవి అంటూ రాసుకొచ్చారు. 70 ఏళ్ల వయసులోనూ మీరు హృదయంలో మరింత యవ్వనంగా మారుతూ, అందరికి ఆదర్శనంగా నిలుస్తున్నారని.. మీ ఆరోగ్యం, ఆనందం, రాబోయే అనేక అద్భుతమైన సంవత్సరాలు కలగాలని ప్రార్థిస్తున్నానని.. అలాగే ప్రతి ఒక్కరూ కోరుకునే ఉత్తమ తండ్రిగా ఉన్నందుకు ధన్యవాదాలు అంటూ 'హ్యాపీ బర్త్‌డే ' అని ముగించారు.

# బాలకృష్ణ అంటే ఓ శక్తి.. - ఆది పినిశెట్టి

బాలకృష్ణ అంటే వ్యక్తి కాదని శక్తి అని నటుడు ఆది పినిశెట్టి అన్నారు. బాలకృష్ణ – బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో పవర్‌ఫుల్‌గా తెరకెక్కుతున్న సినిమా 'అఖండ 2: తాండవం' . సంయుక్త కథానాయిక. ఈ చిత్రంలో ఆది పినిశెట్టి విలన్‌గా కనిపించనున్న విషయం తెలిసిందే. బాలయ్యతో స్క్రీన్ పంచుకోవడం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆది మాట్లాడారు.



"తెరపై బాలకృష్ణ ఎలా కనిపిస్తారో నిజ జీవితంలోనూ అలానే ఉంటారు. ఆయన ఒక పవర్‌హౌస్. ఎంతోమందికి స్ఫూర్తి. దృఢ సంకల్పంతో కష్టపడి పని చేస్తారు. ఆయన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. ఇక బోయపాటి దర్శకత్వంలో మ్యాజిక్ ఉంది. వీరిద్దరి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమాలో అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా" అని తెలిపారు. ఈ సినిమాలో విలన్‌గా నటించడం గురించి మాట్లాడుతూ.. "మనందరిలోనూ మంచి, చెడు రెండూ ఉంటాయి. పరిస్థితులను బట్టి పాజిటివ్, నెగెటివ్‌గా ఆలోచిస్తుంటాం. ఎప్పుడూ పాజిటివ్‌గా ఉండే పాత్రలు చేస్తుంటే ఒక దశ తర్వాత వాటిపై ఆసక్తి ఉండదు. విలన్ పాత్రలకు హద్దు ఉండదు. నటనకు ఎక్కువ ఆస్కారం ఉంటుంది. ప్రతి నాయకుడి పాత్రలు చాలా ఆసక్తిగా ఉంటాయి" అని అన్నారు.

ఇక అఖండ 2 ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. ఇటీవలే బాలయ్య తన పాత్రకు డబ్బింగ్ పూర్తి చేశారు. సీజీ, రీ రికార్డింగ్ పనులు ఒకేసారి జరుగుతున్నాయి. ఆగస్టు చివరికి పనులన్నీ పూర్తిచేయనున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సినిమా సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న విషయం తెలిసిందే.

# మాస్ జాతర న్యూ రిలీజ్ ఫిక్స్.. కానీ భారీ పోటీ తప్పేలా లేదు.

మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక 75వ చిత్రం 'మాస్ జాతర'. యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా నటిస్తోంది. భాను భోగవరపు అనే కుర్రాడు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ చిత్ర టీజర్ విడుదలై మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది. క్రాక్ తర్వాత ఆ స్థాయి హిట్ కొట్టేలా ఉన్నాడు రవితేజ అనే కామెంట్స్



వినిపించాయి.

కాగా ఈ సినిమా వినాయక చవితి కానుకగా ఈ నెల 27న రిలీజ్ కావాల్సి ఉంది. ఆ విషయాన్ని ఇటీవల రిలీజ్ చేసిన ట్రైలర్ లోను ప్రకటించారు మేకర్స్. కానీ ఇప్పుడు ఆ డేట్ కు రిలీజ్ డేట్ ను వాయిదా వేశారు.ఈ సినిమా షూటింగ్ మరో వారం రోజులు పెండింగ్ ఉందట. మాంటేజ్ సాంగ్ ఒకటి కొంత ప్యాచ్ వర్క్ షూట్ పెండింగ్ ఉంది. ముందుగా ప్లాన్ చేసిన షెడ్యూల్ ప్రకారం షూట్ ఫినిష్ కావాలి. కానీ కార్మిక సంఘాలు షూటింగ్స్ కు బంద్ ప్రకటించడంతో షూట్ పెండింగ్ ఉంది. నేటి నుండి కార్మిక సంఘాల బంద్ ముగియడంతో మాస్ జాతర షూటింగ్ స్టార్ట్ చేసారు. చక చక షూటింగ్ చేసేలా షెడ్యూల్ వేశారు. ఇక ఈ నెలలో రిలీజ్ వాయిదా వేసి సెప్టెంబర్ 12న రిలీజ్ చేసేందుకు రెడీ అవుతున్నారు. నేడో రేపో అఫీషియల్ గా ప్రకటన కూడా రాబోతుంది. కానీ అదే రోజు కిష్కింద పురి, కాంత కూడా రిలిజ్ కు రెడీ గా ఉన్నాయి.

## ఒక్కో అడుగూ వేసుకుంటూ



మరికొద్ది రోజుల్లో 'తేరే ఇష్క్ మే' చిత్రంతో ప్రేమికుడి కోసం పోరాటం చేసే ప్రియురాలిగా తెరపై సందడి చేయడానికి ముస్తాబవుతోంది బాలీవుడ్ తార కృతి సనన్. ప్రస్తుతం ఇది ముగింపు దశలో ఉండగానే.. మరో ప్రాజెక్టు కోసం సిద్ధమవుతోందీ భామ. కొన్ని రోజులుగా 'కాక్‌టెయిల్ 2'లో షాహిద్ కపూర్, రష్మికతో కలిసి కృతి కనిపించనున్నట్లు వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పుడీ విషయాన్ని ధృవీకరిస్తూ.. ఇన్‌స్టా వేదికగా ఓ పోస్ట్ పెట్టింది కృతి. "ఒక్కొక్క అడుగు వేసుకుంటూ ఇక్కడికి చేరుకున్నాన"నే అర్థం వచ్చేలా ఓ వ్యాఖ్యను జోడించింది. రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొంది మంచి హిట్‌ను అందుకున్న 'కాక్‌టెయిల్'కు సీక్వెల్ ఇది. హొమి అదజానియా దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో ఇది సెట్స్ పైకి వెళ్లనున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com